అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ



మన ధర్పల్లి మండల అభివృద్ధి

ప్రత్యేక సంచిక

ధర్పల్లి DHARPALLY

నిజామాబాద్-కామారెడ్డి | 08 పేజీలు | శుక్రవారం 06 అక్టోబర్ - 2023

దశమారుతున్న ధర్పల్లి

- 30 నుంచి 100 పడకలకు ఆస్పత్రి అప్‌గ్రేడ్
- రూ.6.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు
- నేడు శంకుస్థాపన చేయనున్న వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- రూరల్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు



మహ్మద్ అజ్మత్ హుస్సేన్, నవతెలంగాణ, ధర్పల్లి.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం దశ మారుతోంది. సెంట్రల్ లైటింగ్‌తో పాటు అనేక అభివృద్ధి పనులు చేపడుతుండగా.. తాజా ఆ ప్రాంతంలో వైద్య మరింత అందుబాటులోకి, ఉచిత వైద్యం అందించేందుకు 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. నేడు (శుక్రవారం) వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. రూరల్ ఎమ్మెల్యే, టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కృషితో ధర్పల్లి మండలంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నట్టు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 4లో

అభివృద్ధి ప్రదాత.. బాజిరెడ్డి

- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు
- అడిగిందే తడువుగా మంజూరు
- సర్పంచ్ స్థాయి నుంచి ఆర్టీసీ చైర్మన్‌గా ప్రస్థానం
- మాస్‌లీడర్‌గా మెప్పు



మహ్మద్ అజ్మత్ హుస్సేన్, నవతెలంగాణ, ధర్పల్లి.

మాస్ లీడర్‌గా పేరుతెచ్చుకున్న బాజిరెడ్డి గోవర్ధన్.. తన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధికి సైతం అదే పంథా కొనసాగిస్తున్నారు. తండాల జనాభా ఎక్కువగా ఉండే ఈ నియోజకర్గంలో మారుమూల తండాలకు సైతం రోడ్లు వేయించి, అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నట్టు బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. ఇటీవల పాంగ్ర సమీపంలో రూ.3.10 కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మరో ఐదు కోట్లు అడిగిందే తడవుగా గిరిజన శాఖ మంత్రి మంజూరు చేయడం.. బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల కోసం పరితపించే తీరుకు నిదర్శనం

వివరాలు 4లో

అభివృద్ధి ప్రదాత.. బాజిరెడ్డి గోవర్ధన్

- రూరల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు
- అడిగిందే తడువుగా పనులు మంజూరు
- సర్పంచ్ స్థాయి నుంచి ఆర్టీసీ చైర్మన్ వరకు ప్రస్థానం
- మాస్‌లీడర్‌గా మెప్పు

మహ్మద్ అజ్మత్ హుస్సేన్, నవతెలంగాణ, ధర్పల్లి.

మాస్ లీడర్‌గా పేరుతెచ్చుకున్న బాజిరెడ్డి గోవర్ధన్.. తన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధికి సైతం అదే పంథా కొనసాగిస్తున్నారు. తండాల జనాభా ఎక్కువగా ఉండే ఈ నియోజకర్గంలో మారుమూల తండాలకు సైతం రోడ్లు వేయించి, అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నట్టు బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. ఇటీవల పాంగ్ర సమీపంలో రూ.3.10 కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మరో ఐదు కోట్లు అడిగిందే తడవుగా గిరిజన శాఖ మంత్రి మంజూరు చేయడం.. బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల కోసం పరితపించే తీరుకు నిదర్శనం

సర్పంచ్ స్థాయి నుంచి అంచెలంచెంచెలుగా..

రూరల్ నియోజకవరగంలోని సిరికొండ మండలం చీమన్‌పల్లిలో జన్మించిన బాజిరెడ్డి గోవర్ధన్.. 1992లో బీఏ పూర్తి చేశారు. తన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ స్థాయి నుంచి ప్రారభించి మాస్ లీడర్‌గా, ప్రజానాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగారు. బాజిరెడ్డి గోవర్ధన్ స్వతంత్రంగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1973లో పోలీస్ పటేల్‌గా పనిచేసి, 1981లో చిమన్‌పల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఆ తరువాత 1986లో సిరికొండ మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.



ఎమ్మెల్సీ కవితతో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

1986లో ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైయ్యారు. 1994లో ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటిచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణ దేవి చేతిలో 14,043 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆ తరువాత పిఎసిఎస్ చైర్మన్‌గా పనిచేశారు. హౌసింగ్ బోర్డు కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. 1999-2004 వరకు ఆర్మూర్ ఎమ్మెల్యేగా, 2004 నుంచి 2009 వరకు బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి డి.శ్రీనివాస్‌పై 26 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్‌పై పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేకుల భూపతిరెడ్డి పై 29,855 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. 2015 నుంచి 2018 వరకు తెలంగాణ శాసనసభ వక్ఫ్ భూములపై హౌస్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశాడు.

ఆర్టీసీ చైర్మన్‌గా విశేష సేవలు

బాజిరెడ్డి గోవర్ధన్‌ను 2021 సెప్టెంబర్ 16న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అప్పటి నుంచి ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో కలిసి ఆర్టీసీని లాభాల భాటలో తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. దీంతో నష్టాల నుంచి గట్టెక్కించారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయడంతో బాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తన హయాంలో ఉద్యోగులకు మేలు జరిగినట్టు సంబరాలు చేపట్టారు.

మళ్లీ గెలిస్తే.. మంత్రి పదవి ఖాయం

బీఆర్ఎస్ నుంచి గెలిచిన తర్వాత మొదట్లోనే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మంత్రి పదవి వస్తుందని ఆయన అనుచరుల్లో ఊహాగానాలు వినిపించాయి. పార్టీ అధిష్టానంలో జరిగిన పరిణామాలవల్ల కొంతమేర ఆశించినా పదవి దక్కలేదు. అయినా ఏ మాత్రమూ నిరాశ చెందకుండా, నిత్యం ప్రజల సమస్యలే పరమావధిగా పనులు చేసుకుంటూ వెళ్లారాయన. 2018 ఎన్నికల్లో తిరిగి అధిష్టానం మెప్పుపొంది, టికెట్టు సంపాదించి రూరల్‌లో రెండోసారి పాగా వేశారు. ప్రభుత్వం ఆదేశానుసారం నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ సమస్యలపై అధిష్టానాన్ని మెప్పించి, నిధులు సమకూర్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉన్నారు. కాగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తమ నాయకుడిని ఈసారి తప్పకుండా అధిష్టానం గుర్తించి మంత్రిపదవి ఇస్తుందని రూరల్ ప్రజలు ఆశించారు. అయినప్పటికీ కొంతమేర నిరాశచెందిన ప్రజలకు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఆర్టీసీ చైర్మెన్‌గా పదవి వరించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సారి గెలిస్తే మంత్రి పదవి ఖాయం అని నాయకులు, కార్యకర్తలు నాయకులు భావిస్తున్నారు.



బతుకమ్మ చీరలు, క్రికెట్ కిట్లు పంపిణీ



జక్రాన్‌పల్లి : చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



ధర్పల్లి : క్రికెట్‌కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-విలేకరులు

ధర్పల్లి :మండలంలోని సీతాయిపేటలో క్రీడా కిట్టు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ యువకులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లోక్కిడి విజయరాములు, ఉపసర్పంచ్ నిశాంత్, జీపీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మోపాల్ : చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ కుంచాల విమల రాజు బతుకమ్మ చీరలను అందజేశారు. అనంతరం యువకులకు క్రికెట్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఇన్చార్జి ఎంపిడిఓ బ్రహ్మానందం, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ నెంబర్ బులెట్ అక్బర్ ఖాన్ పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో సర్పంచ్ ఇందూరు సిద్ధార్థ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్ సిద్ధార్థ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాతనే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడబిడ్డ గురించి ఆలోచిస్తూ పండగ సమయంలో నిరుపేదలకు ఆసరాగ నిలవడానికి ఈ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణ పండుగలకు గుర్తింపు లేకుండా చేశారని మళ్లీ జీవం పోసిన మహనీయుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్ గ్రామ విడిసి అధ్యక్షుడు నవీన్, కోఆప్షన్ సభ్యుడు అజీమ్, సాయిరాం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మడమ తిప్పని మహానాయకుడు బాజిరెడ్డి

- వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి



ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే గోవన్న దగ్గరకు వెళ్తే తాను మాట ఇచ్చారంటే మడమ తిన్పరనేది ప్రజల విశ్వాసం.. అందుకే తాను ఎక్కడ పోటీచేసిన ప్రజల మనసు దోచుకుంటారు.. ప్రజల మనిషి. ఇలాంటి మనిషి రూరల్ ఎమ్మెల్యేగా ఉండటం మాదృష్టంగా భావిస్తున్నానని వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ తెలిపారు. ప్రజలకు ఏచిన్న సమస్యైనా చిన్న నవ్వునవ్వి ధైర్యం చెప్పి మరీ పంపిస్తారు.. ఇలాంటి అరుదైన నాయకుడు చాల అరుదు. తాను చదువుకున్న ఊరు తాను ఏమైనా చేసి అభివృద్ధిలోకి తేవాలనే సంకల్పంతో నేడు 100 పడకల ఆసుపత్రిని సాధించిపెట్టారు. అలాగే తమ రామడుగు గ్రామస్థులు గత ఎన్నికల్లో అడిగిన కోరికను సరేనని మాటిచ్చి నేడు మా కొన్నేళ్ల కలను సాకారం చేస్తూ మండలాన్ని ఏర్పాటుచేశారు. ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. వ్యవసాయంపై ఆధారపడ్డ గ్రామస్తులకు కుడి, ఎడమ కాలువద్వారా రైతాంగానికి అవసరం ఉన్న ప్రతిసారి కెనాల్ నీటిని వదులుతూ ఆదుకుంటున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు. తండ్రిని మించిన తనయుడిగా జెడ్పిటిసిగా బాజిరెడ్డి జగన్ ఉండటం మరెంతో మేలు జరుగుతుంది. సమస్యలపై వచ్చిన ప్రతి ఒక్కరికి ఓపికగా వారి సమస్యలను పరిష్కరిస్తూ ఔరా అనిపించుకుంటునారని అన్నారు. మరి మాకు ఇంతగా ఇంతగా ఇచ్చిన మాగోవన్నను ముచ్చటగా మానియోజకవరానికి ఎమ్మెల్యేగా చేసుకుంటే రానున్న మంత్రివర్గంలో చోటు తప్పక దొరుకుతుంది, మాప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు గమనించి మళ్లీ గోవన్నకే పట్టం కట్టాలని కోరారు.

అడిగిందే తడవుగా
100 పడకల ఆస్పత్రి మంజూరు

- నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశా
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దు
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ఆస్పత్రి నిర్మాణ స్థలం పరిశీలన

నవతెలంగాణ-ధర్పల్లి

మారుమూల ప్రాంతమైన ధర్పల్లి మండలానికి వంద పడకల ఆసుపత్రి మంజూరు కావడం ఆనందంగా ఉందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నూతనంగా 33కోట్ల 15 లక్షలతో రాష్ట్ర ఆరోగ్యమంత్రి తన్నీరు హరీష్ రావు చేతులమీదుగా శుక్రవారం ప్రారంభం కానున్న ఆస్పత్రికోసం స్థలాన్ని అయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియోజవర్గం మారుమూల ప్రాంతంలో ఉందని, ఇక్కడి ప్రజలు అనారోగ్యం వస్తే పట్టణానికి వంద కిలో మీటర్ల దూరం వెళ్ళవలసి వస్తుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా అడగగానే వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసిన గొప్ప మనసున్న మహారాజు కేసీఆర్ అని అన్నారు. ఇందుకు తాను చదువువుకున్న ధర్పల్లి గ్రామానికి ఏదో చెయ్యాలనే తపన ఉంటుందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఇక్కడ వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తే సిరికొండ, ఇందల్వాయి, ధర్పల్లి మండలాల ప్రజలకు ఏంతో మేలు జరుగుతుందని భావించి ధర్పల్లిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దర్పల్లిలో ఇదివరకు సిహెచ్‌సిగా ఉన్న ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి కాబోతుందని ప్రజలకు ఇక్కడ అన్ని విధాలా వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. విశాలమైన సుమారు నాల్గు ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆసుపత్రి నిర్మాణం కాబోతుందని అన్నారు. ఇదివరకు ఉన్న పాత ఆసుపత్రి స్థలంలో ఈఆసుపత్రి నిర్మిస్తే అక్కడ వైద్య సేవలకు అంతరాయం ఏర్పడి ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని గ్రహించి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బదులు ఉండవని, నూతన ఆసుపత్రి ప్రారంభించాక పాత ఆసుపత్రికి నర్సింగ్ ఆసుపత్రి ఏర్పాటుకు అలాగే మాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు మంత్రిని కోరుతానని అన్నారు. అలాగే తన సొంత గ్రామమైన చీమన్ పల్లికి సిహెచ్‌సి మంజూరైందని, అదికూడా మంత్రి చేతుల్లమీదుగా ప్రారంభించుకోనున్నామని తెలిపారు. అలాగే 9కోట్ల 50 లక్షలతో వాడి గ్రామ సమీపంలోని బ్రిడ్జి, చెక్ డ్యామ్ పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. మండల కేంద్రంలో 6. 50 కోట్లతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. అవసరము ఉన్న చోట్ల ప్రజల కోరిక మేరకు నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అన్నారు. 75 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కేసీఆర్ హయాంలో పల్లెలు పట్టన్నల్లాగా అభివృద్ధి సాధించాయని అన్నారు. ఎన్నికలు మళ్లీ వస్తున్నాయి ప్రజలు ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మకుండా అభివృద్ధి చేసే కేసీఆర్‌కు గెలిపించుకొని అన్నివిధాలా మరింత అభివృద్ధి సాధించుకోవాలని అన్నారు. నేడు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం యెక్క సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్ముతూ బతుకులు భారం చేసుకోవద్దని తెలిపారు. నేడు 11 గంటలకు మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డిలు రానున్నారని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు 10 వేలకు మించి భారీఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, మ్యాదరం రాజేందర్ రెడ్డి, రాజ్పాల్ రెడ్డి, అరుగుల రాజేశ్వర్, ఎంపిడిఓ లక్ష్మణ్, తహసీల్దార్ మాలతి, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దళారుల నుంచి రైతులను కాపాడేందుకే సొసైటీలు

- హొన్నాజిపేట్ సొసైటీ చైర్మన్ మ్యాడారం రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి


రాజేందర్‌రెడ్డి

రైతాంగాన్ని దళారులనుండి కాపాడుకునేందుకు సహకార సంఘాలు పురుడుపోసుకున్నాయని ధర్పల్లి మండలం హొన్నాజిపేట్ సొసైటీ చైర్మన్ మ్యాడారం రాజేందర్‌రెడ్డి తెలిపారు. ధర్పల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు మంత్రి హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విచ్చేయనున్న నేపథ్యంలో సొసైటీ చైర్మన్ నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహురు పుట్టిన రోజు సందర్భంగా నవంబర్ 14ను పురస్కరించుకొని సహకార సంఘాల్లో జండావిష్కరణ చేస్తున్నట్టు తెలిపారు. నెహ్రూ దేశ ప్రగతి బాలలతో ముందుకు సాగుతుందని అందుకే నెహ్రూ బాలలను ఇష్టపడేవారిని,అందుకే అయన ప్రధానిగా ఉన్నకాలంలో ప్రతి గ్రామములో పాఠశాలలు, దేశ పౌరులకు జ్ఞానం పెంపొందించేందుకు గ్రంథాలయాలను ఏర్పాటు చేయడంతోపాటు రైతాంగాన్ని దళారులనుండి కాపాడుకునేందుకు సహకార సంఘాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సీఎం కేసీఆర్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన సహకారంతో రైతుల సేవల్లో సొసైటీలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే.. ఎమ్మెల్యే సహకారంతో రైతులకు ఎప్పటికప్పుడు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు పాలక వర్గం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. ఏమైనా అక్కడక్కడా ఇబ్బందులు తలెత్తుతే రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు.


ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందిస్తున్న ఈగ సంజీవరెడ్డి, తదితరులు

ప్రతిభ కనబరిచి ముందుకు సాగాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రతిభను కనబరిచి ముందుకు సాగాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి అన్నారు. బాల్కొండ మండలంలో నిర్వహించిన జిల్లాస్థాయి (ఎస్జీఎఫ్) కబడ్డీ టోర్నమెంట్లో భాగంగా అద్భుత ప్రతిభ కనబరిచే ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న నిజామాబాద్ అర్బన్ జట్టును జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు రాష్ట్రానికి పేరుతేవాలని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షులు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రశాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్, మహేష్, సంతోష్ మహిపాల్, దిలీప్, రంజిత్ గజన్ లాల్ పాల్గొన్నారు.

c
m
y
k

దశమారుతున్న ధర్పల్లి

- 30 నుంచి 100 పడకలకు ఆస్పత్రి అప్‌గ్రేడ్
- రూ.6.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు
- నేడు శంకుస్థాపన చేయనున్న వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు

మహ్మద్ అజ్మత్ హుస్సేన్, నవతెలంగాణ, ధర్పల్లి.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం దశ మారుతోంది. సెంట్రల్ లైటింగ్‌తో పాటు అనేక అభివృద్ధి పనులు చేపడుతుండగా.. తాజా ఆ ప్రాంతంలో వైద్య మరింత అందుబాటులోకి, ఉచిత వైద్యం అందించేందుకు 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. నేడు (శుక్రవారం) వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. రూరల్ ఎమ్మెల్యే, టీఎస్‌ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కృషితో ధర్పల్లి మండలంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నట్టు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. దీంట్లో భాగంగా గురుకులాలను ఏర్పాటు చేస్తూ, మన ఊరు మన బడిలో భాగంగా స్కూళ్లను కార్పోరేట్ హంగులతో రూపుదిద్దుతుంది. పీహెచ్‌సీలను, సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేస్తూ ఉచిత వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తుంది. అయితే మెరుగైన వైద్య సదుపాయాల కోసం నియోజకవర్గంలో ఏరియా ఆసుపత్రి లేకపోవడంతో అటు నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుంది. ఆ ఇబ్బందులను తీర్చేందుకు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ 100 పడకల ఆస్పత్రిని తీసుకొస్తున్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవతో ధర్పల్లి మండల కేంద్రానికి 100 పడకల ఆస్పత్రి మంజూరైంది. 30 పడకల ఆసత్రిని 100 పడకలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేడు వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారు.



ఊరచెరువు వద్ద బోటింగ్ కోసం ఏర్పాట్లు పరిశీలిస్తున్న జగన్

రూ. 33.15 కోట్లతో వంద పడకల ఆసుపత్రి

రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లిలో ఇప్పటి వరకు ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల ఏరియా ఆసుపత్రిగా మార్చుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ జారీ చేసింది. రూ. 33.15 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవనంతో పాటు 100 పడకల కోసం బెడ్స్, అత్యాధునిక వైద్య పరికరాలు ఇతర మౌలిక సదుపాయలను ఏర్పాటు చేయనున్నారు. ఇది పూర్తయితే అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి నిపుణులైన వైద్యులతో పాటు నర్సింగ్ స్టాఫ్, సపోర్టింగ్ స్టాఫ్, వైద్య పరీక్షల కోసం ల్యాబ్ తదితరాలన్నీ అందుబాటులోకి వచ్చి వస్తాయి. గర్భిణులతోపాటు వివిధ దీర్ఘకాలిక జబ్బులతో బాధ పడే వారికి ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

అదేవిధంగా ఇక్కడి ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు వైద్య సిబ్బందికి కూడా వెసులుబాటు కలుగుతుంది. ఇప్పటివరకు గర్భిణులు, ఇతర వ్యాధి గ్రస్తులను దూర ప్రాంతాలకు తీసుకువెళ్లేవారు. ఇప్పుడు ఏరియా ఆసుపత్రి ఏర్పాటు కానుండ టంతో ఇక్కడే చూపించుకుంటారు. ధర్పల్లికి 100 పడకల ఆసుపత్రి రావడం ద్వారా నియోజకవర్గంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది. జిల్లా కేంద్రానికి వెళ్లే అవసరం లేకుండా కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా ఏర్పాటు చేస్తున్నట్టు స్థానికల నాయకులు పేర్కొంటున్నారు.

మండలాఫీసు.. మరింత చేరువలో

నూతన మండలంగా రామడుగు ప్రాజెక్టు

హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

నవతెలంగాణ-ధర్పల్లి

ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రామడుగు ప్రాజెక్టు గ్రామస్తుల కల ఎట్టకేలకు నెరవేరింది. రామడుగు ప్రాజెక్టును మండలంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయా గ్రామాల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధర్పల్లి మండలం నుండి రామడుగు, కేసారం, మైలారం, డిబి తండా, చల్లగర్గ గ్రామాలతో కలిపి నూతన మండలంగా ఏర్పాటు చేయనున్నారు.

నూతన మండలంలోకి రామడుగుతో పాటు కేసారం, చల్లగర్గ, డీబీ తండా, మైలారం,కోరట్ పల్లి,కోరట్ పల్లి తండా,సుద్దులం గ్రామాలతో కొత్త మండలంగా అవతరించే అవకాశం ఉంది. ఈసందర్భంగా బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇచ్చిన మాట కు కట్టుబడి తమ గ్రామాన్ని మండలం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పట్టుపట్టిన విక్రమార్కునిగా మండలాన్ని సాధించి పెట్టిన గోవర్ధన్.. ఈప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండిపోతారని అన్నారు. ఏ మేలు మరువమని జీజితాంతం కేసీఆర్, బాజిరెడ్డి కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈసందర్భంగా రామడుగు గ్రామస్థుల తరపున ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే గోవంనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుగ్రామానికి కోట్ల రూపాయలతో అభివృద్ధి

నవతెలంగాణ-ధర్పల్లి

'గతంలో మా గ్రామం వాడి.. సిరికొండ మండలంలో ఉండే, ఆ మండలానికి చివర కుగ్రామం కావడంతో గత పాలకులు పట్టించుకోలేదు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక పాలనా సౌలభ్యం కొరకు మండలాల విభజనలో మా గ్రామాన్ని ధర్పల్లికి మార్చి మా గ్రామాన్ని అభివృద్ధిలోకి తెచ్చింది ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్. తనకు మా తరపున, మా గ్రామస్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని వాడి గ్రామ సర్పంచ్ రొండ్ల బాగవ్వా తెలిపారు. నవతెలంగాణతో సర్పంచ్ ప్రత్యేకంగా మాట్లాడారు. 'చిన్న గ్రామాన్ని పక్క పంచాయతీ భవనానికి నిధులు అందించి ఆదుకున్నారు. కొన్ని సీసీ రోగులు ఇచ్చారు. దళితబంధుతో మాగ్రామ దళితులకు ఆదుకొని వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా దళిత సోదరులకు తీర్చిదిద్దిన గోవన్నకు మాగ్రామస్తులు ఎన్నటికీ మరువరు. ముఖ్యంగా మా గ్రామానికి సమీపంలో ఉన్న బ్రీజ్ ద్వారా ప్రతి సంవత్సరం ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యేవి. రాకపోకలు నిలిచిపోయేవి. అలాగే రైతులకు నీరు నిల్వ ఉండకుండా చెక్ డ్యామ్ అవసరము ఉన్న దృశ్య, అవి రెండింటిని నేడు 9కోట్ల 50 లక్షలతో ప్రారంభిస్తున్న మంత్రి హరీష్ రావు, మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవన్నకు, జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఇన్నాళ్లు అభివృద్ధికి నోచుకోని మాగ్రామము మీవల్లే మాపల్లె అభివృద్ధిని నోచుకుంది. మీవెంటే మేముంటాము. మీ గెలుపుకు సహకారం అందిస్తాం' అని సర్పంచ్ తెలిపారు.



ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి..

- నాన్నే నాకు స్ఫూర్తి :
  ధర్పల్లి జడ్పీటీ బాజిరెడ్డి జగన్

మహ్మద్ అజ్మత్ హుస్సేన్, నవతెలంగాణ, ధర్పల్లి.



ప్రతి యువత ఏదో ఒక లక్ష్యం పెట్టుకొని జీవితంలో రాణిస్తారని, తాను కూడా ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చినట్టు ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ తెలిపారు. మా నాన్నే నాకు స్ఫూర్తి. ఆయన సర్పంచ్‌గా తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆదే విధంగా తాను కూడా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారిని ఆర్థికం గా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టినట్టు తెలిపారు. నేడు ధర్పల్లిలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు మంత్రి హరిశ్‌రావు పర్యటన నేపథ్యంలో నవతెలంగాణతో మాట్లాడారు.

ధర్పల్లిలో ఇంతకుముందు సీహెచ్‌సీ ఉండే. ఆరోగ్య సేవలు మితంగా అందేవి. 100 పడకల ఆస్పత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతాయని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషి చేసి చేయడంతో సీఎం కేసీఆర్ ధర్పల్లికి 100 పడకల ఆస్పత్రి మంజూరు చేశారు. ఇది వరకు డిచ్‌పల్లి, ధర్పల్లిలో సీహెచ్‌సీ సెంటర్‌లు ఉన్నాయి. డిచ్‌పల్లి నిజామాబాద్‌కు దగ్గరగా ఉండటంతో ఏమైనా అవసరం వస్తే నిజామాబాద్‌కు వెళ్తారు. కానీ మారుమూల ప్రాంత ప్రజలకు అందు బాటులో ఉండేం దుకు 4 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 33.18 కోట్ల వ్యయంతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు నేడు (శుక్రవారం) శంకుస్థాపన చేయనున్నారు.

మాతా శిశురక్షణ కేంద్రం, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు మంత్రిని కోరనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామం చీమన్‌పల్లికి పీహెచ్‌సీ మంజూరైనట్టు తెలిపారు. ప్రారంభోత్సవాల కార్యక్రమానికి మూడు మండలాల నుంచి 70 గ్రామాల నుంచి జనసమీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు.

తండాలను అభివృద్ధి చేసింది

బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే బాజిరెడ్డి కృషితోనే ఇంత అభివృద్ధి
- బీల్యా తండా సర్పంచ్ రాజేష్



మాట్లాడుతున్న సర్పంచ్ రాజేశ్

నవతెలంగాణ-ధర్పల్లి

ప్రత్యేక రాష్ట్రంలో తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మండలంలోని బీల్యా తండా సర్పంచ్ రాజేష్ అన్నారు. గతంలో తండాలకు రహదారులు, ఇతర కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న తమకు నేడు కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తండాలు అభివృద్ధికి నోచుకున్నాయని అన్నారు. ఇందుకు అనుగుణంగా తమ నాయకుడు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తమ తండాలను అభివృద్ధి చేశారని అన్నారు. నేడు ప్రతి తండాలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీలకు పక్క భవనాలు మంజూరు చేశారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ బాగు చేశారని వివరించారు. రాష్ట్రంలో కేసీఆర్, రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్ లేకుంటే ఇంత అభివృద్ధి జరిగేది కాదని అన్నారు. నేడు తమ తండాల్లోని ప్రజలు హాయిగా వ్యవసాయం చేస్తూ, ఇతర వ్యాపారాలు చేస్తూ ప్రజలు సంతోషంగా గడుపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. 2012 నాటి జనాభా లెక్కల ప్రకారం తమ తండా జనాభా 420, ఓటర్లు 1050 ఉన్న తమ పంచాయతీకి 20 లక్షలతో పక్క పంచాయతీ భవనం వచ్చిందని, 12.5 క్రిమిటోరియం, 15 లక్షలతో ప్రహరి గోడ, 2.25 లక్షలతో డంపింగ్ యార్డు, 25 లక్షలతో పల్లె ప్రగతి పనులు జరిగాయని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా రూరల్ ఎమ్మెల్యే మూడవ సారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, రానున్న మంత్రివర్గంలో చోటు తప్పక సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

మనసున్న ఎమ్మెల్యే..

బాజిరెడ్డి గోవర్ధన్

ఎంపిటిసి గుగులోత్ స్వామి

నవతెలంగాణ-ధర్పల్లి



ఆపద ఉందంటే ఆదుకునే గొప్ప మనుసున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అని చల్లగర్గ, డీబీ తండా ఎంపిటిసి గుగులోత్ స్వామి అన్నారు. తమ గ్రామాల పరిధిలో సుమారు నాల్గు కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశారని తెలిపారు. తాము బాజిరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని వివరించారు. చల్లగర్గ, డిబి తండా ఎంపిటిసి గుగులోత్ స్వామి అన్నారు. తమ తండా పంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, తండాలో కల్యాణ మండపానికి 10 లక్షలు, చింతరల్ తండాలో కమ్యూనిటీ హాల్‌కు 8 లక్షలు, 3 ఐమాక్స్ లైట్లు, సిసి రోడ్ల 25 లక్షలు, 28 లక్షలతో కల్వర్టులు, ప్రహరీ గోడకు నిధులు, మన ఊరు మన బడికి చల్లగర్లకు 12 లక్షలు, డిబి తండాకు పాఠశాలకు 12 లక్షలు, కమ్యూనిటీ హాల్‌లకు, రోడ్లకు ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రత్యేకంగా నిధులు అందించి ఆదుకున్నారని తెలిపారు. ఒక ఐమాక్స్ లైటు, చల్లగార్గలో 25 లక్షలు, ఒడ్డెర కాలనీలో 5 లక్షలు, చర్చికి 3 లక్షలు ఇలా అందరికీ అడిగిన వెంటనే అభివృద్ధికి నిధులిచ్చినా గొప్ప మనుసున్న ఎమ్మెల్యే అని తెలిపారు. వెనుకబడిన తమ తండావాసులు గౌరవంగా జీవించేందుకు అన్నివిధాలా ఆదుకున్నారని వివరించారు. తాము మళ్లీ మా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌నే గెలిపించుకుంటామని తెలిపారు.

అభివృద్ధి ప్రదాత.. బాజిరెడ్డి గోవర్ధన్

- సీతాయిపేట సర్పంచ్ లోక్కిడి విజయ

నవతెలంగాణ-ధర్పల్లి





అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అని సీతాయిపేట సర్పంచ్ లోక్కిడి విజయ అన్నారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమ గ్రామం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా.. అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హయాంలో గ్రామంలో అనేక అభివృద్ధి జరిగింది. ముఖ్యంగా మన ఊరు మన బడికింద ప్రత్యేకంగా ఎమ్మెల్యే 10లక్షల 25 నిధులు అందించి బాగుచేశారు. అలాగే కిచెన్ షెడ్డుకి నాలుగు లక్షలు, విద్యార్థుల సౌకర్యం బాత్ రూంలు నిర్మిచేందుకు నిధులు మంజూరు చేశారు. గ్రామంలోని సుమారు అన్ని గ్రామంలో సిసి రోడ్లు వేయిచుకోగలిగాం. డ్రైనేజి వ్యవస్థ బాగు చేసుకున్నాం. గోవన్న ప్రత్యేకంగా మా గ్రామంపై ప్రత్యేక దృషి పెట్టారు. దాంతో నిధులు అందించడంతో గ్రామం అనేక అభివృద్ధి సాధించింది. వారు ఇచ్చిన ప్రోత్సాహంతోనే తామే చేసిన పనులకు కేంద్రప్రభుత్వం ద్వారా తమ పంచాయతీ అవార్డు దక్కింది. దీనంతటికి కారణం ఎమ్మెల్యే గోవర్ధనే. తాను సహకరించకపోతే అభివృద్ధి జరిగేది కాదు. ఎక్కడేసిన గొంగడి అక్కడ అనే చందంగా ఉండేది. ఇంతటి అభివృద్ధి ప్రదాతకు తాము, తమ గ్రామస్థులు ఎప్పటికీ మరచిపోలేమని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకుడు లోక్కిడి రాములు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోవర్ధన్ వల్లనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. గ్రామంలో విశాలమైన రోడ్లు, చెత్త చెదారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఇక్కడి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. గతంలో అభివృద్ధి జరుగక కుంటుపడిపోయిండే. ఇప్పుడు ఎక్కడికి వెళ్లి వచ్చినా. మాకు మనుసున పడుతుంది. తాగునీటికి చిన్నపాటి సమస్య ఉంది. అదికూడా త్వరలో పూర్తి అవుతుంది. గత 10 సంవత్సరాల క్రితం ఈగ్రామస్తులు విదేశాలకు వెళ్లినవారు ఇప్పుడు తమ స్వగ్రామానికి వచ్చి చూస్తే అన్ని మారిపోయేలా మారింది. అసలు ఇది మా ఉరేనా అని కొందరు మా మిత్రులు అంటుంటే సంతోషమనిపిస్తుంది. అన్ని ఇచ్చిన ఎమ్మెల్యే గోవర్ధన్‌తో పాటు వారి తనయుడు బాజిరెడ్డి జగన్ అన్న మాకు జెడ్పిటిసిగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నాం. రాష్ట్రంలో కేసీఆర్, నియోజవర్గానికి గోవన్న, మండలానికి జగనన్న ద్వారానే మాగ్రామం ఇంత అభివృద్ధి చెందింది. రానున్న రోజుల్లో మళ్లీ ఎమ్మెల్యేగా గోవర్ధన్‌కే పట్టం కడతామని అన్నారు. ఉప సర్పంచ్ బీ నిశాంత్ మాట్లాడుతూ.. నేడు నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి అయిందంటే అది కేవలం గోవన్న ద్వారానే అని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మెప్పించి ఒప్పించి తమ ప్రాంతం కొరకు పాటుపడుతున్నదుకు గోవర్ధన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మళ్లీ బాజిరెడ్డి గోవర్ధనే గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు.



రైతుల సహకారంతోనే

సొసైటీ అభివృద్ధి

- రైతుల శ్రేయస్సే లక్ష్యం
- సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లిఖార్జున్

నవతెలంగాణ-ధర్పల్లి



సొసైటీ చైర్మన్ మల్లిఖార్జున్

సహకార సంఘాలనేటివి రైతు సోదరుల సహకారంతో బలోపేతమవుతాయని అందుకే వారి శ్రేయస్సు కోసమే తాము పాటుపడుతున్నామని ధర్పల్లి సింగిల్ విండో చెర్మన్ చెలిమెల మల్లికార్జున్ అన్నారు. మహాజన సభలు నిర్వహించి సొసైటీ జమ ఖర్చులు, అలాగే లావాదేవీల ఇతర అంశాలను ఎప్పటికప్పుడు రైతులకు వివరిస్తున్నట్టు తెలిపారు. ధర్పల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు మంత్రి హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విచ్చేయనున్న నేపథ్యంలో సొసైటీ చైర్మన్ నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి వడ్ల కొనుగోలు సీజన్‌లో రైతులకు సమయానికి కాంటాలు కాక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఒకే సెంటర్ ద్వారా కాంటాలు ఆలస్యమవుతున్నాయని రైతులు సొసైటీ దృష్టికి తీసుకురావడంతో సొసైటీ ద్వారా అదనంగా గ్రామంలో మరో సెంటర్ ఏర్పాటు చేసి ఇబ్బందు లను తొలగించినట్టు తెలిపారు. ఒకవేళ సొసైటీ వారు ఏర్పా టు చేయకుంటే తాము ఇసిడి సిఎంఎస్ ద్వారా అదనపు సెంటర్ ఏర్పాటు కు ప్రయత్ని స్తామని తెలిపారు. ఎవరి ద్వారా కొనుగోలులు జరిపిన ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకే తమ ఆలోచన అని తెలిపారు.

ప్రతి సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా పాలక వర్గం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. ఏమైనా అక్కడక్కడా ఇబ్బందులు తలెత్తుతే రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. సొసైటీ సెక్రటరీ గుజ్జుల సంతోష్‌రెడ్డి జమా ఖర్చులు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని మహాజన సభల్లో వివరిస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని రవీంద్రభారతి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆది స్వామి తెలిపారు. అండర్ 17 విభాగంలో మద్ది విశాల్ రెడ్డి, శ్రీకర్ ఎంపిక కాగా అండర్ 14 విభాగంలో సాత్విక్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ముగ్గురు విద్యార్థులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులను పాఠశాల సిబ్బంది యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్



సిద్ధి భాస్కర్‌గౌడ్, పిఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుపట్టి.. కొలువు కొట్టి

ఉమ్మడి జిల్లాలో కానిస్టేబుల్ ఉద్యోగానికి పలువురు ఎంపిక

- రెంజల్ మండలంలో 18 మందికి కొలువు
- మద్నూర్ మండలంలోని శాఖాపూర్‌లో ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగం

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలువురు యువతీయువకులు కానిస్టేబుల్ కొలువును సాధించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన కానిస్టేబుల్ రాత, శారీరక పరీక్షతో పాటు ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకున్న అభ్యర్థుల తుది జాబితాను బుధవారం పోలీసు శాఖ విడుదల చేసింది. అయితే ఉమ్మడి జిల్లాలోని పలువురు యువతీ యువకులు పట్టుపట్టి కొలువు సాధించారు. నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ మండలం నుంచి 18 మంది కానిస్టేబుల్ కొలువు సాధించారు. దీంతో ఈ మండలం ఆదర్శనంగా నిలిచింది. కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ మండలంలోని శాఖాపూర్‌కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు కానిస్టేబుల్ కొలువు సాధించారు. దీంతో వారిని ఆ గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

– నవతెలంగాణ-విలేకరుల బృందం

ఒకే మండలం.. 18 మంది ఎంపిక






నవతెలంగాణ-రెంజల్

మండలంలో సివిల్ పోలీసు ఉద్యోగాలను 18 మంది సాధించారు. మండలంలో 18 మంది విజయం సాధించడం మండలానికి గర్వకారణం. యువత అనుకుంటే సాధించనిది ఏదీ లేదని రెంజల్ మండల యువత నిరూపించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటు, తల్లిదండ్రుల కష్టాలను జీర్ణించుకున్న యువత ఉద్యోగాన్ని ఎలాగైనా సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగారు. వీరన్నగుట్ట సర్పంచ్ బి.రాజు సర్పంచ్ పదవిని చేపట్టి గ్రామ అభివృద్ధి కోసం తనవంతు సహకారాన్ని అందిస్తూనే పోలీస్ ఉద్యోగం సాధించడంతో గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. మండలంలోని కూనెపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ జిల్లాలోనే రెండవ ర్యాంకు సాధించారు. వీరన్నగుట్ట గ్రామానికి చెందిన పృథ్వీరాజ్, షేక్ రఫిక్ సివిల్ ఉద్యోగాలను సాధించారు. మండ లంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన ముగ్గురు, కూనేపల్లి గ్రామంలో ఒకరు, కళ్యాపూర్‌లో ఇద్దరు, రెంజల్ మండల కేంద్రంలో ఒకరు, సాటాపూర్ గ్రామంలో ముగ్గురు, బోర్గంలో ఇద్దరు, నీలా గ్రామంలో ఒకరు, తాడ్‌బిలోలి గ్రామంలో ఇద్దరు, కిసాన్ తండాలో ఒకరు సివిల్ పోలీస్ ఉద్యోగాలను సాధించారు.

ఒకే కుటుంబంలో ముగ్గురికి కొలువు





నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని శాఖాపూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు కానిస్టేబుల్ కొలువు సాధించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి కొలువులు వచ్చిన సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ అబ్దుల్ కరీం ఆ కుటుంబానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో గురువారం వేడుకలు నిర్వహించారు. టపాసులు కాలుస్తూ స్వీట్లు పంచి పెట్టారు. కానిస్టేబుల్ కొలువుల్లో శాఖాపూర్ గ్రామానికి చెందిన ఒక కుటుంబం మూడు కొలువులు సాధించడంతో తమ గ్రామానికి ఆ కుటుంబం తీసుకువచ్చిన పేరు ఏనాడు కూడా మరువలేమని సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కానిస్టేబుల్ కొలువులు పొందినందున గ్రామస్తులంతా ఆ కుటుంబాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

మట్టిలో మాణిక్యం.. మిర్యాల భార్గవి..

- ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైన యువతి



నవతెలంగాణ-బోధన్

ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మిర్యాల భార్గవి ప్రతిభావంతురాలైన మట్టిలో మాణిక్యమే. నిరుపేద కుటుంబం అయిన ఆమె తల్లిదండ్రులు ఉదయం నుంచి పొద్దంతా గ్రామగ్రామాన తిరుగుతూ వంటపాత్రలు (బాసాన్లు) అమ్ముకుంటూ జీవనం సాగిస్తారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. తాను పేద కుటుంబంలో పుట్టానని ఆమె ఏనాడు బాధపడలేదు. దాంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి దరఖాస్తు చేసి సిద్ధం అయింది. ఆమె కృషికి ఫలితంగా బుధవారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో మిర్యాల భార్గవి ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయింది. తమ కూతురు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికవడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఉద్యోగం సాధించిన భార్గవికి మండల వాసులు అభినందనలు తెలిపారు.

సోనీకి 'అక్కే ఆదర్శం'

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువతీ యువకులు కానిస్టేబుల్స్ కొలువులకు ఎంపికయ్యారు. మండలంలోని మోడెగాం గ్రామంలో పతకం సోని (సివిల్) కానిస్టేబుల్‌కు ఎంపికయ్యింది. మోడేగాం గ్రామంలో సివిల్‌కు ఎంపికైన పతకం సోని మాట్లాడుతూ.. ప్రస్తుతం గాంధారి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న తన అక్కను స్ఫూర్తిగా తీసుకుని పోటీ పడి ఎంపికైనట్టు తెలిపింది. తాము ముగ్గురం అక్కాచెల్లెండ్లమని, తమ తండ్రి సత్తయ్య అధైర్య పడకుండా ముగ్గురిని చదివించినట్టు మరో కూతురు ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నట్లు తెలిపారు.

పలువురు ఎంపిక..

మండలంలోని మోడెగంకు చెందిన పొడపత్రం విష్ణువర్ధన్, ధర్మరావుపేట్ సృజనరెడ్డి, సదాశివనగర్ ఆశ, ఉపేందర్, భూంపల్లి, పడిగెల మేఘన, వాగ్మరి క్రిష్ణ, మంగళి శ్రీనివాస్, ముకుంద్ గారి సాయిక్రిష్ణ, మర్కల్ హరిషిత్‌రెడ్డి, సాకలి మౌనిక, దొడ్లె నరేష్, దొడ్లె గణేష్, జూకంటి గోవర్ధన్‌రెడ్డి, అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రశాంత్, ఇందు, సంతోష్ తదితరులు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

కూలీ చేసి చదివిస్తే.. కొలువు కొట్టాడు..

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని సోమవారంపేట గ్రామానికి చెందిన గూగులోత్ తిరుపతి తెలంగాణ పోలీస్ ఫలితాలలో సత్తా చాటాడు. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందిస్తున్నారు. తిరుపతి నాన్న గజాన్ కూలి పనులు చేస్తూ కొడుకుని పోలీసు ఉద్యోగాన్ని చదివించాడు. ప్రస్తుతం ఉద్యోగం రావడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కానిస్టేబుల్ ఉద్యోగానికి ఇద్దరు ఎంపిక

నవతెలంగాణ-లింగంపేట్




మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులు కానిస్టేబుల్‌కు ఎంపికయ్యారు. ఎక్కపల్లి మాలవత్ తాండవ చెందిన ఎవరెస్టు శిఖరం అధిరోహించిన మాలవత్ రజిత కానిస్టేబుల్‌కు ఎంపికైంది. అదేవిధంగా అదేతండాకు చెందిన మాలవత్ ప్రకాష్ కానిస్టేబుల్‌కు ఎంపికయ్యారు. లింగంపల్లి గ్రామానికి చెందిన బండి పృథ్వీరాజ్ కానిస్టేబుల్‌కు ఎంపికయ్యారు. దీంతో సర్పంచ్ బండి రాజయ్య శాలువా కప్పి సన్మానించారు. బాలాపూర్ గ్రామానికి చెందిన సంధ్యా, భయంపల్లి తండాకు చెందిన ఒకరు, ఐలాపూర్ గ్రామంలో ఇద్దరు కానిస్టేబుల్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి గ్రామస్తులు సన్మానించారు.

విద్య నేర్చిన గ్రామానికి వంద పడకల ఆసుపత్రి

- నేడు వైద్య శాఖమంత్రితో ఆసుపత్రి శంకుస్థాపన
- విజయవంతం చేయాలి
- ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

'మండల కేంద్రాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. తాను బాల్యంలో మండల కేంద్రంలో విద్యాభ్యాసం చేసిన ధర్పల్లి గ్రామానికి ప్రత్యేక దృష్టితో నిధులు అందిస్తూ అభివృద్ధికి పాటుపడుతున్న మహా నాయకుడు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవన్న' అని ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి అన్నారు. 'మండల కేంద్రంలో నేడు వైద్య శాఖా మంత్రి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డిల చేతులమీదుగా 33 కోట్ల 15 లక్షలతో శుక్రవారం 11 గంటలకు ప్రారంభించనున్న వంద పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేస్తున్న దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సొసైటీ చైర్మెన్లు, డైరెక్టర్లు, ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలి. దీంతోపాటు 6కోట్ల 50 లక్షలతో మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ శంకుస్థాపన, ఊర చెరువులో ప్రజల సౌకర్యార్థం బోటింగ్ ప్రారంభించనున్నారు. అలాగే మండలంలోని వాడి వాగుపై వంతెన నిర్మాణంతో పాటు చెక్ డ్యామ్ కు 9కోట్ల 50 లక్షలతో శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మడమ తిప్పని నాయకుని ఆధ్వర్యంలో తాము భాగస్వాములమైనందుకు అదృష్టాంగా భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రనాయకులను తమ ప్రాంత సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రికి, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, కవితకు ఇతర అన్ని శాఖల మంత్రులతో కలివిడిగా ఉంటూ తమ ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ ఆకాంక్షించే నాయకుడు బాజిరెడ్డి గోవన్న అని అన్నారు. రానున్న ఎన్నికల్లో గోవన్నకు భారీమెజారిటితో గెలిపించుకునే బాధ్యత మనపై ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి పక్షాల అబద్దపు ప్రచారాలు నమ్మకుండా తమ కాళ్ళ ముందు ఉన్న నిజాన్ని గమనించండి, ప్రతి ఇంటికి నేడు కేసీఆర్ హయాంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా, వందల పథకాలు, ప్రజలకోసం పరితపించే మన నాయకులు మనకోసం అహర్నిశలు పనులు చేస్తున్న, రానున్న రోజుల్లో ఎన్నికలు వస్తున్నాయి జాగ్రత వహించి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. ఏమాత్రం ప్రజలు ఆదమరిస్తే గోస తప్పదని అన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని ఆగంచేసే వారి చేతిలో పెట్టవద్దని ఉద్బోధించారు.

31లోగా మిల్లింగ్ లక్ష్యం చేరుకోవాలి



మాట్లాడుతున్న చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

మిల్లింగ్ లక్ష్యాలను అక్టోబర్ 31 లోగా రైస్ మిల్లుల యజమానులు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం రైస్ మిల్లులో యజమానులతో అదనపు కలెక్టర్ చంద్రమోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 25 శాతం లక్ష్యం తక్కువ ఉన్న రైస్ మిల్ యజమానులు ధాన్యం మిల్లింగును వేగవంతం చేయాలని సూచించారు. 50 శాతం లక్ష్యం దాటని రైస్ మిల్లులకు వచ్చే ఖరీఫ్ సీజన్ ధాన్యం పంపబోమని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున బాబు, జిల్లా సివిల్ సప్లై జనరల్ మేనేజర్ అభిషేక్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో అదనపు రుసుం 13 వరకు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ ఓపెన్ స్కూల్ లో 2023 - 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి (ఎస్.ఎస్.సి), ఇంటర్మీడియట్లలో ప్రవేశాలకు ఈనెల 13 వరకు గడువు పొడగించినట్టు జిల్లా విద్యాశాఖాదికారి ఎస్.వి. దుర్గా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫీజును అదనపు రుసుంతో చెల్లించుటకు పదవ తరగతి (ఎస్ఎస్‌సి) రూపాయలు 1550, 100, ఇంటర్మీడియట్ రూపాయలు 1800, 200తో (బి.సి., ఎస్.సి, ఎస్.టి, ఎక్స్ సర్విస్ మన్, పి.హెచ్సి, అన్ని వర్గాల మహిళలకు ప్రవేశ రుసుంలో ప్రభుత్వం నుండి ఫీజు రాయితీ ఇవ్వబడును అని తెలిపారు. ప్రవేశ రుసుమును టిఎస్ ఆన్‌లైన్, ఎ.పి ఆన్ లైన్, మీసేవ సెంటర్లలో చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ తుల రవీందర్ సెల్ నెం 8008403518 కు సంప్రదించాలని తెలిపారు.

ఐక్య పోరాటాలతో డిమాండ్లు పరిష్కారం

- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు రమేశ్‌బాబు
- సమ్మె విరమించి విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఐక్యంగా పోరాటాలు చేస్తే డిమాండ్లు పరిష్కారం అవుతాయని మరోసారి నిరూపితం అయిందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు రమేశ్‌బాబు అన్నారు. తమ డిమాండ్‌లు పరిష్కరించాలని 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెను గురువారం విరమించారు. సమ్మె చేపట్టడంతో ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరపగా.. సఫలం అయినట్టు తెలిపారు. దీంతో విధుల్లోకి చేరుతున్నట్టు గురువారం ఐసిడిఎస్ జిల్లా అధికారులకు సమ్మె విరమణ లెటర్లను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు ఐక్యంగా పోరాటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలు చర్చలు జరిపి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చినట్టు తెలిపారు. ప్రధానంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కూ రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలను ఇవ్వడానికి అంగీకరించిందని, దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన తాత్కాలిక భృతిని అంగన్వాడి ఉద్యోగులకు అమలు చేస్తామని, పిఆర్‌సిలో కనీస వేతనాలు వచ్చేటట్టు కృషి చేస్తామని హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షలు రూపాయలు కల్పిస్తామని హామీ ఇవ్వటంతో పాటు వేసవి సెలవులను నెల రోజులు ఇవ్వటానికి అంగీకరించినట్టు తెలిపారు. సమ్మె కాలపు వేతనాలు సైతం చెల్లించనున్నట్టు తెలపడంతో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె విరమించి విధుల్లో చేరినట్టు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు జరపాలని లేనియెడల రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు చేయాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. సమ్మె కాలంలో సహకరించిన అధికారులకు, రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐక్య పోరాటాల ద్వారా ఏదైనా సాధించుకోవచ్చని అంగన్‌వాడీ ఉద్యోగులు చేసిన పోరాటం రుజువు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రాజెక్టు నాయకులు వాణి, సందీప, సూర్య కళ, సరిత, రాజ్యలక్ష్మి, లలిత, జరీనా తదితరులతోపాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


ఐసీడీఎస్ పీడీ సునందకు సమ్మె విరమణ లెటర్‌ను అందజేస్తున్న అంగన్‌వాడీలు


సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బైటాయించిన ఆశాలు

ఆశావర్కర్ల కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) 11వ రోజు నిర్వహించిన సమ్మెలో భాగంగా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు గురువారం నిజామాబాద్ కలెక్టరేట్‌ను ముట్టడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా ఖానాపూర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18000లు ఇవ్వాలని, 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పిఆర్సి బకాయిలను చెల్లించాలని, ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గైని రాజమణి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నన్నే సాబ్, కటారి రాములు, ధ్యారంగుల కృష్ణ, ఆశ నాయకులు రేణుక, సుకన్య, భాగ్య, నర్స, లలిత, వహీదా తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఎక్స్‌గ్రేషియాకు దరఖాస్తు చేసుకోవాలి

- కార్మిక శాఖ సహాయ కమిషనర్ సురేందర్

నవతెలంగాణ-కామారెడ్డి



అసంఘటిత రంగాలలో పనిచేస్తూ ఈ-శ్రమ్ పోర్టల్ నందు పేరు రిజిస్టర్ చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్-గ్రేషియా అందిస్తున్నదని కార్మిక శాఖ సహాయ కమిషనర్ సురేందర్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన క్రింద మార్చి 31, 2022 నాటికి ఈ-శ్రమ్ పోర్టల్ నందు పేరు నమోదు చేసుకొని ఆ తేదీలోపు చనిపోయిన కార్మికుల నామినీలకు 2 లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికునికి ఒక లక్ష ఎక్స్ గ్రేషియా అందించనున్నట్టు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో కలెక్టర్ విశేష కృషివల్ల అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న లక్షా 50 వేల మంది కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయించామని తెలిపారు. 2022 మార్చి 31 నాటికి ఈ-శ్రమ్ పోర్టల్ నందు పేరు నమోదు చేసుకొని ఆ తేదీ లోపు చనిపోయిన లేదా అంగవైకల్యం పొందిన కార్మికుల నామినీలు, కార్మికులు ఎక్స్ గ్రేషియా నిమిత్తం కలెక్టరేట్ లోని సహాయ లేబర్ కమీషనర్ కు ఫిబ్రవరి 23, 2024 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు వెంట మరణ ధ్రువపత్రం, ఆధార్, ఈ-శ్రమ్ కార్డు, ఎఫ్.ఐ.ఆర్, పంచనామా, పోస్ట్ మార్టం రిపోర్ట్, వైద్య ధ్రువపత్రం, నామిని బ్యాంకు వివరాలు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలో తనను సంప్రదించవలసినదిగా ఆయన సూచించారు.

మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ


కుట్టు మిషిన్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ బాబాపూర్ గ్రామాల్లో మైనార్టీ మహిళలకు ప్రభుత్వం అందజేసిన కుట్టుమిషన్లను అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆర్మూర్ మహేష్ జెడ్పిటిసి చౌటుపల్లి రవి ఎంపీడీవో రాజేశ్వర్ చేతుల మీదుగా మండలంలోని మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్, కౌన్సిలర్ల చేతుల మీదుగా భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు. యువకులకు ఆట సామాగ్రి కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ గంగమోహన్, సర్పంచులు, ఎంపీటీసీలు మున్సిపల్ కమిషనర్ ఇంచార్జ్ రాజేందర్, వైస్ చైర్మన్ బాల భాగత్,కౌన్సిలర్లు షమీం బేగం, రజాక్ , లింగం, నరసయ్య, ప్రసాద్, సతీష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అజ్మతుల్లా, సర్వర్ హుస్సేన్, పర్స నవీన్, అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షుడు తాహెర్ హుస్సేన్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అంజుమ్, నయుం, ఇక్రమ్, రెహమాన్, అబ్దుల్లా, అజార్, రహమాన్, అంజుమన్ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను విమర్శించేస్థాయి మోడీకి లేదు

నవతెలంగాణ-మోపాల్

కేసీఆర్‌ను విమర్శించే స్థాయి మోడీకి లేదని జడ్పిటిసి కమల నరేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదని, కేసిఆర్ ని విమర్శించే అంత స్థాయి మోడీకి లేదనీ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మాట్లాడాలని, కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడని అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, అలాంటి గొప్ప పథకాలు లేవని కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేఖనే, మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు.

అన్ని వర్గాలకూ సమన్యాయం

- ఎప్పుడు వచ్చామన్నది కాదు అభివృద్ధి జరిగిందా లేదా అనేది ముఖ్యం
- రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు... దేశంలో ఎక్కడా లేవు
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు
- రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఓడినా.. గెలిచినా ప్రజల్లోనే ఉంటామని, అలాంటి వారే ప్రజా నాయకులుగా నిలుస్తారని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలో జయశంకర్ సార్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అదేవిధంగా 1 కోటి 60 లక్షల రూపాయలతో బైపాస్ రోడ్డు శంకుస్థాపన చేపట్టారు. గ్రామంలో కోట్ల రూపాయలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం చేపట్టారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసుకుంటూ, వివిధ సంఘాల, కమ్యూనిటీ భవనాలు, మహిళా భవనాలు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు అంతర్గత డ్రైనేజీలు వైకుంఠధామాలు మన ఊరు మనబడి అభివృద్ధి కార్యక్రమాలకు నేడు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నట్టు తెలిపారు.

సుద్దలం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఇళ్ల పట్టాల పంపిణీ 32 మందికి పంపిణీ చేశారు. తెలంగాణ సర్కార్ క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తూ గ్రామాల్లో యువకులకు క్రీడా కిట్లను వివిధ గ్రామాలకు చెందిన యువకులకు పంపిణీ చేస్తుందని, రాబోయే రోజుల్లో బతుకమ్మ సంబరాలు వస్తున్న సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా ప్రతి సంవత్సరం ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

'తెలంగాణ వచ్చిన తర్వాత... డెవలప్మెంట్ పరంగా చెరువులు , కుంటలు, కోట్ల రూపాయలతో మరమ్మతులు ప్రతి గ్రామంలో చేశాం. కుల వృత్తులను కాపాడేందుకు, ప్రతి ఒక్క వర్గానికి హార్దిక పరంగా అన్ని కులస్తులకు సమన్యాయం చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారు. గుండ్ల కులస్తులకు చాపలు పంపిణీ, యాదవులకు మేకలు, గొర్లు పంపిణీ చేస్తున్నాం. తెలంగాణ వస్తే ఏమొస్తది అన్నా దానికి నిదర్శనం ఈ సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనం.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఇష్టం లేదు, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు అని మోడీ అంటుండు.. తెలంగాణ వ్యతిరేకి మోడీ' అని అన్నారు.

'పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మితో సామాజిక భద్రత కల్పిస్తున్నదని, బీడీ పెన్షన్ వృద్ధాప్య పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, రైతులకు 24 గంటలు కరెంట్ ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది కదా, మరి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఇతర రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. అమ్మకు అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడటా అన్నా చందంగా బీజేపీ నాయకుల తీరు ఉంది. అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రూరల్ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

'ఎలక్షన్ వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకులు అబద్ధ ప్రచారాలు చేసుకుంటూ దగ్గరికి వస్తున్నారు.. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అభివృద్ధి చేసే వారెవరో మాటలు చెప్పే వారెవరో ప్రజలు గమనించాలి. రాబోయే రోజుల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.


యువకులకు క్రీడా కిట్లు అందజేస్తున్న బాజిరెడ్డి

పోలీసు ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం


కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన ఆరుగురు అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి విడుదల చేసిన ఎంపిక జాబితాలో ఉద్యోగాలు సాధించారు. గ్రామానికి చెందిన ఆరుగురు అభ్యర్థుల్లో సివిల్ కానిస్టేబుల్ లుగా కూర్మ అభినవ్, వంజరి అంజు ఉద్యోగాలు సాధించగా, ఏఆర్ కానిస్టేబుల్‌గా నాగుల వినిత్, పాతని నితిన్, కుర్మా ప్రణయ్ ఉద్యోగాలు సాధించారు. కాగా కూర్మ గణేష్ బెటాలియన్ సాధించాడు. గ్రామం నుండి ఒకేసారి ఆరుగురు అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన ఆరుగురు అభ్యర్థులను సర్పంచ్ సక్కారం అశోక్ శాలువాలతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి, ఉత్తమ సేవలు అందించడం ద్వారా గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. పదోన్నతులు పొంది ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బిచ్కుందకు, ధర్పల్లికి మంత్రి హరీష్‌రావు రాక


హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-బిచ్కుంద/ధర్పల్లి

బిచ్కుంద మండల కేంద్రంతో పాటు ధర్పల్లి మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసి 100 పడకల ఆస్పత్రిగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నూతన భవన శంకుస్థాపనకు మంత్రి హరీశ్‌రావు శుక్రవారం ఇరు మండలాల్లో పర్యటించనున్నారు.

బిచ్కుందలో 26 కోట్ల నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని ఎంపీపీ అశోక్ పటేల్ తెలిపారు. అనంతరం బండాయప్పా కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ సమావేశానికి ఉదయం 10 గంటలలోపు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు బిచ్కుందకు హెలికాప్టర్‌లో వస్తుండడంతో బిచ్కుంద మండలంలోని చిన్నదేవాడ గ్రామ సమీపాన అధికారులు నిర్మిస్తున్న హెలిప్యాడ్‌ను ఎమ్మెల్యే హనుమంత్ షిండే శుక్రవారం పరిశీలించారు. చుట్టూరా బారికేడ్ల ఏర్పాటు, మైదానంలో దుమ్ము ధూళి లేవకుండా నీరు చల్లాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ అశోక్ పటేల్, వైస్ ఎంపీపీ రాజు పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, వెంకట్రావు దేశాయ్, తహసిల్దార్ లక్ష్మణ్, ఆర్ఐ సాయిబాబా, ఆర్అండ్‌బీ డీఈ కిషన్, ఏఈ అధికారులు నాయకులు ఉన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న కలెక్టర్

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో గురువారం ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయిల్ ఫామ్‌లో అంతర్ పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతు క్షేత్రాన్ని ఇతర రైతులు క్షేత్ర పర్యటన చేసే విధంగా చూడాలన్నారు. ఎకరానికి 50 ఆయిల్ ఫాం మొక్కలు ఉండే విధంగా నాటుకోవాలని చెప్పారు. వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో 8, 100 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి విజయ భాస్కర్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగ అవకాశాలకు 7న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ , వివిధ దేశాలలో నర్సింగ్ కోసం విదేశీ ఉద్యోగ నియామకాలను సులభారతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నదని జిల్లా ఉపాధి అధికారి మధుసూదన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యూకే జర్మనీ, హంగేరి , పోలాండ్, రొమేనియా వంటి దేశాలలో అర్హత కలిగిన నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ కార్మికులకు పెద్ద డిమాండ్ ఉందని, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ, భాష నైపుణ్యాలను అందించడానికి, విదేశీ ఉద్యోగ నియామకాలను అందించడానికి ఈ దేశాల్లోని ప్రభుత్వ ,ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యం కలిగి ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో టామ్‌కామ్ విదేశీ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు యూఏఈ, ఆస్ట్రేలియా, మాల్టా, మారిషస్, జపాన్, జర్మనీ లోని ఖాళీల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ నెల 7 న బాన్సువాడ రోడ్డులోని బిచ్కుంద ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు ఎన్రోల్ మెంట్ డ్రైవ్ నివహిస్తున్నట్టు తెలిపారు ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అప్ డేట్ చేసిన రెజ్యూమ్, సంబంధిత డాక్యుమెంట్లతో డ్రైవ్ కు హాజరు కావలసినదిగా ఆయన సూచించారు. వివరాలకు ఙఙ.శీఎఙీవ.వశ్రీఖఅ-ష్త్రుఖఱ.ష్ట్రశీజ.ఱఅ సందర్శించాలని, లేదా 8247838789/ 7893566493/ 9849639539 మొబైల్ నెంబర్లను సంప్రదించవలసినదిగా జిల్లా ఉపాధి కల్పనాధికారి సూచించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం

నవతెలంగాణ-ఆర్మూర్

సేవకార్య క్రమాల్లో భాగంగా విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు అందజేయడం అభినంద నీయమని ప్రధానో పాధ్యా యులు లక్ష్మీనారాయణ అన్నారు. ండలంలోని పిప్రి ఉన్నత పాఠశాలలో గురువారం బ్రహ్మంగారి గుడి ఆలయ కమిటీ అధ్యక్షులు సుంకం భూషణ్ ఏడు సంవత్సరాల నుండి విద్యార్థులు చదువులో ముందుండాలని సహాయ సహకారాలు అందజేయడం అభినందనీ యమని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యా యులు విజయ్ కుమార్, రఘు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన కారోబార్లు



నవతెలంగాణ-భీంగల్

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కారో బార్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 34 రోజులుగా సమ్మె చేస్తే ప్రభుత్వం తరఫున పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఇలాంటి కదలిక లేదని కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు బాలయ్య తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం కారోబార్ల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఇందిరా పార్కు వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు మండల కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో తరలివెళ్లారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు గుర్రపు రాజేశ్వర్, భీంగల్ మండల అధ్యక్షులు శ్రీపాదం బాలయ్య , మండల కారోబార్లు, సిబ్బంది, కార్మికులు ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లారు.

పిఈటీని సన్మానించిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎంతో మంది విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో హాకీలో ఉత్తమ క్రీడాకారులుగా, సైనికులుగా తీర్చిదిద్దిన పీఈటీ చిన్నయ్య 2003-2004 పదవ తరగతి పూర్వ విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే సమయంలో పిఈటీ చిన్నయ విద్యతోపాటు ఉత్తర క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషించారని అన్నారు. అలాంటి పిఈటీ ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

బైపాస్‌తో బాధలన్ని తీరినయ్

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

పనులు పరిశీలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

బైపాస్ రోడ్డు నిర్మాణం కావడంతో గ్రామ ప్రజల బాధలన్నీ తీరాయని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెల్మల్ గ్రామంలో జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....మూడు కోట్ల పదహారు లక్షలతో బైపాస్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. గత 70 సంవత్సరాలలో ఏ నాయకుడు చేయని పని తాను చేశానని పేర్కొన్నాడు. సుమారుగా రెండు కిలోమీటర్ల పొడవునా డంబర్ రోడ్డు పోశామన్నారు. దీంతో వెల్మల్ గ్రామ ప్రజల దశాబ్దాల కోరిక నెరవేరిందన్నారు. ఆర్మూర్ నుంచి వెల్మల్ మీదుగా నందిపేట్ పోయే వాహనాలు సులభంగా మండల కేంద్రానికి చేరుకోవచ్చున్నారు. ఎమ్మెల్యే స్వయంగా డాంబర్‌తో ఉన్న టిప్పర్ నడిపిస్తూ ఓరా అనిపించాడు. కార్యక్రమంలో వైసిపి దేవేందర్, మండల అధ్యక్షుడు మచ్చుల సాగర్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజన్న, ఉప సర్పంచ్ ఉప్పెడు నారాయణ, కేజీ సురేష్ ,ఎర్రటి మోహన్ ,బట్టు కృష్ణ , పోతన్న, రఫీ, శంకర్, శుభాకర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఏజెంట్లతో అప్రమత్తంగా ఉండాలి

ఏఎస్సై శంకర్



అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-బాల్కొండ

నకిలీ ఏజెంట్లతో గల్ఫ్ వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై శంకర్ అన్నారు. నిజామాబాద్ పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో గురువారం బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాండురంగ ఫంక్షన్ హాల్, బస్సాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద లంగర్ బీడీ టేకేదారులకు, వర్కర్లకు సమాజంలో జరుగతున్న నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో నిజామాబాద్ షీ టీమ్ నంబర్ 8712659795, డయల్ 100 కి ఫోన్ చేయాలని అన్నారు. మీ మొబైల్ ఫోన్ దొంగిలించిన, పోగొట్టుకున్న సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగుతుందినీ తెలిపారు. మూడ నమ్మకాలు నమ్మవద్దని అవగాహన కల్పించారు.ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ మోసాలు గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు. దీనికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని తెలిపాకరు. కార్యక్రమంలో బాల్కొండ పోలీస్ స్టేషన్ ఏ ఎస్సై శంకర్, పోలీస్ కానిస్టేబుల్ లింగన్న సాయికుమార్ ,కళాబృందం సిబ్బంది విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి గణేష్ గుప్తా అంటే బెటర్

- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్**

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

మిస్టర్ గణేష్ గుప్తా అని చెప్పుకోవడం కాదు... అవినీతి గణేష్ గుప్త అనడం బెట్టర్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని అర్సపల్లిలో 14వ, 15వ డివిజన్ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని, స్థానిక అర్సపల్లి ప్రజలతో కలిసి వైకుంఠధామం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో రెండు నెలల క్రితం హడావిడి చేసి రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ చేతులమీదుగా వైకుంఠధామం ప్రారంభించిన నేటికీ ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారని అన్నారు. కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. అన్ని వైకుంఠధామాలకు తాళం వేసి ఉంచారని, వెంటనే వాటిని తెరవాలని, లేకపోతే అన్ని వైకుంఠధామాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వలేకనే వైకుంఠధామాలు తెరవడం లేదని అన్నారు. గణేష్ గుప్తా దత్తత తీసుకున్న డివిజన్లోని ఈ పరిస్థితి ఉంటే మిగతా డివిజన్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని అన్నారు. కుల సంఘాలకు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడం కాదు.. వెంటనే వారికి డబ్బులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసినందుకే కుల సంఘాల దగ్గరికి వస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆర్మీ రమేష్, రంజిత్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మెట్టు విజయ్, ఎర్రం సుధీర్, పంచ రెడ్డి శ్రీధర్, గోపిడి వినోద్ రెడ్డి, ఇల్లెందుల ప్రభాకర్, బూర్గుల వినోద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బాల్కొండ విద్యుత్ శాఖ ఏఈఎల్ శ్రీనివాస్ తెలిపారు.మండల కేంద్రంలో 11 కె.వి విద్యుత్ తీగలు మార్చే పనిలో భాగంగా శుక్రవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గృహలక్ష్మి, బీసీ బంధులో పేర్లు ఎందుకు తీసేశారు?

- **ఎంపీడీవోను ప్రశ్నించిన సర్పంచులు, ఎంపీటీసీలు**
- **మూడుగంటలు ఆలస్యంగా ప్రారంభమైన మండల సమావేశం**

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

గృహలక్ష్మి పథకం, బీసీ బందు పథకంలో పేర్లు ఆన్లైన్లో ఎంటర్ చేసుకున్నాక కొందరి పేర్లను పరిశీలనల పేరిట ఎందుకు తీసివేశారో సమాధానం చెప్పాలని సర్పంచులు, ఎంపీటీసీలు ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ అనుష ప్రేమ్‌నాయక్, జెడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, ఎంపీడీవో మల్లేశం, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు ఆధ్వర్యంలో సమావేశం . గురువారం జీడ్పీ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీలు, సర్పంచులు మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకంలో గాని బీసీ బంధు పథకంలో గాని సాంక్షన్ కాకపోయినా పర్వాలేదు కానీ పరిశీలనలో ఎందుకు పేర్లు రాలేదని అన్నారు. దానికి ఎంపీడీవో మల్లేశం పంచాయతీ సెక్రటరీ, సర్పంచుతో విచారణ జరిపించి వారే అక్కడ అర్హత లేని అభ్యర్థులను తీసివేశారని సమాధానం ఇచ్చారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారి పేరు తీసివేస్తే మళ్లీ వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్నాక పంచాయతీ సెక్రెటరీ, సర్పంచులు విచారణ జరిపించి అర్హతలు ఉంటే కచ్చితంగా వారి పేర్లపై పంపించడం జరుగుతుందని సమాధానం ఇవ్వడంతో శాంతించారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వారు 35.42 కిలోమీటర్లు సాంక్షన్ కాగా 3614 కలెక్షన్లు ఇప్పటి గ్రామాలలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేశపూర్‌లో ఆర్అండ్‌బీ పనులు జరుగుతున్నాయని అన్నారు. కొందరు సర్పంచులు వ్యవసాయశాఖ అధికారిని వడగండ్ల వానకు ఎకరానికి 10వేలు రాలేదని అడిగారు దానికి వారు డబ్బులు వచ్చాయని త్వరలోనే పంచుతామని చెప్పారు. రుణమాఫీ పేర్ల లిస్టును ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అడగగా బ్యాంకు ద్వారా తీసుకోవాలని చెప్పగా బ్యాంకు వారు ఎందుకు ఇస్తారు ప్రభుత్వం ద్వారా జరిగిన రుణమాఫీ వ్యవసాయశాఖ అధికారి ఇవ్వాలి కదా అని సర్పంచులు అన్నారు. తప్పకుండా ఇస్తాం అనడంతో శాంతించారు. డిప్యూటీ ఎమ్మార్వో రంజిత్ రేషన్ కార్డుల గురించి మాట్లాడగా ఐదు సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని సభ్యులు అడుగగా ఇది మండల పరిధిలో లేదని, కమిషనర్ పరిధిలో ఉందని, ఆధార్ కార్డు ఉండాలని, అలాగే వీఆర్ఏ వ్యవస్థ మొత్తం రద్దయిన తర్వాత దీనిపైన స్పష్టత లేకుండా పోయిందని ఇది మండలాల పరిధి దాటిపోయిందని తెలిపారు. ఇది కమిషనర్ పరిదిలో ఉందని లాగిన్ ఆప్షన్ వస్తే కచ్చితంగా కొత్త రేషన్ కార్డులు అప్లై చేసుకోవచ్చు విడిపోయిన కుటుంబాలు కొందరు కలిసిన వారున్నారు వారి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వేరే దేశాల్లో ఉన్న అభ్యర్థులకు కొత్త రేషన్ కార్డులు ఎలా ఇవ్వాలో దానిపైన స్పష్టత రాలేదని, కొందరి రేషన్ కార్డులను తీసివేయడం కూడా మండల పరిధిలో లేవని కమిషనర్ల స్థాయిలో కట్ చేశారని అన్నారు. ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ...

ఈ మధ్య సీజనల్ జ్వరాలు వైరల్ ఫీవర్ డెంగ్యూ ఫీవర్ వస్తుందని, ఏడిసా టెస్ట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉందని, ప్రైవేటు ఆసుపత్రులకు పోవద్దని ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి చికిత్స ఉందని తెలిపారు.

30వేల ప్లేట్లెట్స్ ఉన్నా కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి చికిత్స ఉందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో 311 డేంగి కేసులు నమోదు కాగా రెండు మరణాలు మాత్రమే సంభవించాయని తెలిపారు. ఎంపీఓ మధురిమ మాట్లాడడం ప్రారంభించగానే సభ్యులు మీరు మాట్లాడడం వద్దని ని సీసీ చార్జీలు ఎందుకు కట్టాలని మాకు గ్రాంట్లు వచ్చాయా? డబ్బులు వచ్చాయా ఆ విషయమే చెప్పాలని అన్నారు. టాక్స్ 98,20,600 రూపాయలు ఉండగా ఇంతవరకు పది లక్షల 24 వేల ఒక వంద వసూలు చేశామని తెలిపారు. దసరా తర్వాత టీమ్స్ ఏర్పాటు చేసి టాక్స్ టార్గట్టుగా రీచ్ అవ్వాలని అన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

గృహలక్ష్మి పథకంలో 85 అప్లికేషన్లు వస్తే 45 అప్లికేషన్లు లేవని దానికి కొందరు రాష్ట్ర బిల్డింగ్ పాస్ లేదని చెప్పారని అన్నారు. పూర్వీకుల నుండి వచ్చిన భూములను ఆబాది భూములు అంటారని, వాటికి రిజిస్ట్రేషన్ కావడం లేదని, గ్రామపంచాయతీ నుండి రిసిప్ట్ కూడా రావడం లేదని, వారు గృహలక్ష్మి పథకానికి అర్హత కావాలి అంటే ఎలా అని సభ్యులు అడిగారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ పాస్ ఏ విధంగా తెచ్చుకోవాలని అన్నారు. ఉద్యానవన అధికారి సంధ్య మాట్లాడుతూ పండ్లతోటలకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకైతే 100శాతం సబ్సిడీ ఉందని, ఓబిసి, ఓసి రైతులకు 90శాతం సబ్సిడీ ఉందని తెలిపారు. డ్రాగన్ ఫ్రూట్ లాంటివి 30 సంవత్సరాల వరకు ఒక్కొక్క పోల్‌కి నాలుగు చెట్లు వస్తాయని, ఆయిల్‌ఫామ్ తోటలో కూడా రైతులకు ప్రోత్సహించాలని సూచించారు. ఐకెపి అధికారి మాట్లాడుతూ.. 26 కోట్ల 60 లక్షల టార్గెట్ ఉండగా 13 కోట్ల 89 లక్షల 64 ఇచ్చామని తెలిపారు. శ్రీదేవి కింద ఐదు కోట్ల 65 దశల టార్గెట్ ఉండగా ఒక కోటి 96 ఇవ్వడం జరిగిందని అలాగే చిన్న కారు సన్నకారు వ్యాపారస్తులకు లక్ష నుండి 50 లక్షల వరకు మిషనరీ కింద రుణాలు ఇస్తామని, దానిలో 35శాతం సబ్సిడీ ఉందని పిండి గిర్ని, అల్లం, కారం గిర్నీలకు రుణాలు ఇస్తున్నామని అన్నారు. మహిళలకు క్యాష్ క్రెడిట్ లిమిట్ స్కీమ్ కింద డిపాజిట్ చేసిన సరే రికవరీ చేస్తామని తెలిపారు. ఒక్కో సంఘానికి రెండు లక్షలు, ఐదు లక్షలు, 20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నామని తెలిపారుఏపీవో పద్మ మాట్లాడుతూ 6553 జాబ్ కార్డ్స్ ఉన్నాయని కానీ ఇప్పటికే 7500 నుండి 8000 వరకు పనిచేశారని అన్నారు. మల్లారం, కొండూరు గ్రామాలలో పని లేని వారిని గుర్తించి 300 మంది వరకు పని కల్పించామని 5 ఎకరాల కంటే భూమి తక్కువ ఉన్నవారికి డ్రిప్ ఇరిగేషన్ లాంటి వాటిలో సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. సర్పంచులు ఎంపీటీసీలు ఎంత వాదించిన అధికారులు తూతూ మంత్రంగా సమాధానాలు ఇస్తున్నారని సీనియర్ నాయకులు గుండారం ఎంపీటీసీ గంగాధర్, మల్లారం సర్పంచ్ చింతకింది నగేష్, ధర్మారం తండా సర్పంచ్ గంగారం, తిరుమన్ పల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కొండూరు సర్పంచ్ అశోక్, తదితరులు వాపోయారు.

మానాల అంటే సొంత గ్రామంతో సమానం

- **గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కేసిఆర్‌తోనే సాధ్యమయ్యింది**
- **మానాల గ్రామ అభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేశాం**
- **మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గానికి చివరి గ్రామమైన మనాల అంటే తనకు సొంత గ్రామంతో సమానంగా చూస్తానని, ఇక్కడి తండా ప్రజల కల్మషం లేని ప్రేమ తనకు ఎంతో ఇష్టమని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారంబాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామం, తండాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవం, పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మనాలా గిరిజన ప్రజలు 762 కుటుంబాలకు 1750ఎకరాలు పోడు పట్టాలు పంపిణీ చేసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఒక్క ఊరి కోసం వంద కోట్ల పైగా అభివృద్ధి పనులు జరిగాయనీ, మానాల ప్రజలను అంతా నా కుటుంబ సభ్యులలాగే చూసానని చెప్పారు. మానాల గ్రామంలో 11 కులాలకు సంఘ భవనాలకు తీజ్, సేవాలాల్ భవనాలు రూ.67 లక్షలు, రూ.60 లక్షలు ఇతర సంఘ భవనాలకు ఇచ్చామని అన్నారు. మొత్తం ఒక్క గ్రామంలోనే రూ. 1.27 కోట్లు సంఘ భవనాలకు నిధులు ఇచ్చామని చెప్పారు. 16 తండాలు ఉంటే నాలుగు గ్రామ పంచాయతీల అధికారులు ప్రపోజల్ చేస్తే.. తాను 8 గ్రామ పంచాయతీలు చేయించాననీ అన్నారు. తీజ్ పండుగకు మహిళలకు తీజ్ భవనాలు, సేవాలాల్ భవనం ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే ఇచ్చామని, రాష్ట్రంలో ఇట్లా ఎక్కడ లేదన్నారు. కాంగ్రెస్,బీజేపీ వాళ్ల వచ్చి అయోమయంలో పడేసే మాటలు చెప్తారు.. వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

రూ.1.12 కోట్లతోహనుమాన్ తండా గొర్రె గుండం రోడ్డు పనులకు, రూ.2.20 కోట్లతో మానాల రుద్రాంగి రోడ్ పై తాతమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మానాల మున్నూరు కాపు పటేల్ ఫంక్షన్ హాల్ లో గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ చేశారు. పలు కుల సంఘ భవన నిర్మాణాలకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీల అందజేశారు. అనంతరం రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన దేగావత్ తండా గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు దారి పొడవునా పూలు చల్లుతూ మంత్రికి నీరాజనం పలికి, గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రితో సేవలాల్ మహారాజ్ పూజ చేయించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.



గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

బీఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని, కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వేల్పూర్ మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మైనారిటి నేతలు, వెల్కటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, భీంగల్ పట్టణానికి చెందిన బిజెపి యువకులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కోడూరు స్వామి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కోడూరు స్వామిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ గురువారం తెలిపారు. పద్మశాలీ సంఘం నగర కార్యదర్శిగా గతంలో పని చేసిన అనుభవం ఉన్న కోడూరి స్వామి రాకతో జిల్లా బీసీ సంక్షేమ సంఘం బలోపేతం అయిందని నరాల సుధాకర్ అన్నారు. కోడూరు స్వామి ఎన్నో సామాజిక సేవలు చేసిన అనుభవం ఉన్నవారు అని అన్నారు. బీసీ కులాల అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తానని కోడూరి స్వామి అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, నగర అధ్యక్షులు ధర్మనం దేవేందర్, ఎనుగందుల మురళి, కరిపె రవిందర్, నారాయణ రెడ్డి, నారాయణ రావు నాని, లక్ష్మణ్ గౌడ్, శ్రీలత, విజయ్, గురుచరణ్, హనుమంత్ రావు, పోశెట్టి, విష్ణు, సదానంద్, వెంకటేశ్, భీమర్తి రవి, శ్రీనివాస్, శివలింగం. చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో, కళాశాలలో సీపీఆర్ ట్రైనింగ్ నిర్వహించాలి

- **గవర్నర్ తమిళిసై**
- **జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్లు, రాష్ట్ర పాలకమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం**



గవర్నర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పూర్వ విద్యార్థులు విద్యాసంస్థలకు అండగా నిలబడాలని రాష్ట్ర గవర్నర్ , అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణా తమిళ్‌సూ సౌందరా రాజన్ అన్నారు. గురువారం జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం రాజభవన్ లోని దర్బార్ హాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల, కళాశాల విశ్వవిద్యాలయంలో చేసిన సేవలను వెబ్సైట్లో పొందుపరచాలని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను వెబ్సైట్లో ఉంచాలని సూచించారు. వచ్చే సంవత్సరం 17 సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కూడా సిపిఆర్ ట్రైనింగ్ తీసుకోవాలని, రెడ్ క్రాస్ చైర్మన్లు బాధ్యత తీసుకొని ప్రతి పాఠశాలలో, కళాశాలలో సిపిఆర్ ట్రైనింగ్ నిర్వహించాలని చెప్పారు. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని కూడా చేయించి వారికి ట్రైనింగ్స్ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా నిజాంబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాసర సరస్వతి అమ్మవారి అభిషేకం లడ్డు సరస్వతి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ భుస్సా ఆంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ నిజాంబాద్ సిపిఆర్ ట్రైలర్ డాక్టర్ శ్రీశైలం, రామకృష్ణ పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా వేతనాలు పెంపు

- **బీఎల్‌టీయూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్**

నవతెలంగాణ-కంఠేశ్వర్

వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, ఔట్ సోర్సింగ్ జవాన్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆరు నెలల నుండి వివిధ దశలుగా పోరాటాలు చేయడంతో వేతనాలు పెంచారని బీఎల్‌టీయూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తెలిపారు. ద్వారా వాటర్ సప్లయ్, గార్డెన్స్,స్ట్రీట్ లైట్స్ కార్మికులకు 19,500, ఔట్ సోర్సింగ్ జవాన్ లకు, వాటర్ సప్లయ్ సూపర్ వైజర్స్, ఆఫీస్ స్టాఫ్ ,కు 22,500 వేతనాలు పెంచుతూ ఈనెల 4న మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.

పసుపు బోర్డు కేంద్రం జిల్లా ప్రజల హక్కు

- **పసుపు రైతుల సంఘం**

నవతెలంగాణ-ఆర్మూర్



పసుపు బోర్డు జిల్లా పసుపు రైతుల హక్కు అని పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి నరసింహ నాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పసుపు బోర్డు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి ప్రకటించడాన్ని తెలంగాణ పసుపు రైతుల సంఘం స్వాగతిస్తుంది. 2006 నవంబర్ 26న ఆర్మూర్‌లో తన ఆధ్వర్యంలో మొట్టమొదటి సమావేశంలో తీర్మానించిన డిమాండ్లలో ఒకటి "పసుపునకు ప్రత్యేక బోర్డ్" పసుపునకు మద్దతు ధర, పసుపు పరిశోధన కేంద్రం"17 సంవత్సరాల తర్వాత నిజామాబాద్ పసుపు రైతుల కళ నెరవేరబోతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే కమ్మర్‌పల్లి లో పసుపు పరిశోధన కేంద్రం ప్రారంభం అయ్యిందని తెలిపారు. నిజామాబాద్ సభలో ప్రధాని "నేషనల్ టర్మరిక్ బోర్డ్ ఇన్ తెలంగాణ" అని ప్రకటించారని అన్నారు. బోర్డు విధి విధానాలు, ఎంత బడ్జెట్ ఇస్తారు.. మద్దతు ధర ఎంత ప్రకటిస్తున్నారో స్పష్టత లేదని కేవలం బోర్డు వల్ల రైతులకు ఎక్కువ ప్రయోజనం ఉండదని తెలిపారు. మద్దతు ధర పసుపు బోర్డు కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంటే అక్కడ రైతులకు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు పెట్టాలని సంవత్సరాలుగా నిజామాబాద్ రైతులు పోరాడుతున్నారు అని అన్నారు. బిజెపి నాయకులు పసుపు రైతుల ఉద్యమానికి మద్దతు ఇచ్చి 2014 లో అధికారం రాగానే పసుపు బోర్డు సాధ్యం కాదన్నారని తెలిపారు. . అదే బిజెపి 2019 కలలో బాండ్ పేపర్ రాసి ఇచ్చి ఇప్పుడు ఎన్నికల ముందు ప్రకటించడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. నిన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కూడా ఎంత మద్దతు ధర ఇస్తారో, ఎన్ని కోట్ల బడ్జెట్ కేటాయిస్తారో స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. 2014 నుండి 2019 వరకు కవిత అప్పటి పార్లమెంటు సభ్యురాలిగా ఎంతగానో పోరాడిన స్పందించని కేంద్రం ఇప్పుడు కేవలం తెలంగాణ , పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రకటన చేసినట్లు గా జిల్లా పసుపు రైతులు అనుమానిస్తున్నారని తెలిపారు. దీన్ని నివృత్తి చేయడానికి కేంద్రం వెంటనే బిల్లు పెట్టి 1986లో సైసెస్ బోర్డు చట్టానికి సవరణ చేసి, పసుపునకు ప్రత్యేక బోర్డు, బడ్జెట్, మద్దతు ధర 15వేలు నిర్ణయించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిట్టపల్లి గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పాట్యూరి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

పేదింటి మహిలకు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఓ వరం లాంటిది

నవతెలంగాణ-పిట్లం

పేదింటి మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వరం లాంటిదని ఎంపీపీ కవిత, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సావిత్రి, సర్పంచ్ విజయలక్ష్మి కొనియాడారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో 109 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదింటి కుటుంబాలలో ఆడపిల్లల పెళ్లి సమయాలలో అప్పుల భారంతో సతమతమవ్వకూడదనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండేందుకు ఈ పథకాలను ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సాయిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంతో పాటు మండలంలోని పరిసర ప్రాంత గ్రామాలలో గురువారం ఆయా గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ఇంటివద్దకే కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేపట్టారు. లబ్ధిదారులకు ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా 76 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, చెక్కులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి అందజేశారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి అదుకుంటున్నారని అన్నారు. ఇందులో భాగంగానే పేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డలు కుటుంబానికి బరువు కాకూడదనే ఉద్దేశ్యంతోనే ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కులు అందజేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్, ఎంపిటిసిలు లబ్దిదారులు పాల్గొన్నారు.

అన్ని మతాలకూ సమన్యాయం

- పలుచోట్ల బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని చీరలను సరఫరా చేసి, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు గురువారం కన్నులపండుగగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌలాస్ జీపిలో వైస్ ఎంపీపీ ఉమాకాంత్, సర్పంచ్‌లు గొల్ల హన్మండ్లు, బస్వాపూర్‌లో రవిశంకర్, నాగల్‌గావ్‌లో కపిల్, మహమ్మదాబాద్‌లో సాయిలు, ఖండేబల్లూర్‌లో మహానంద, పడంపల్లిలో గణేష్, బిజ్జ ల్‌వాడిలో యాదవ్, మాదాపూర్‌లో సర్పంచ్ దినేష్, విండో చైర్మెన్ శివానంద్, పెద్దఎడ్గిలో జేపీఎస్ నాగయ్య, ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

పిట్లం : మండలంలోని చిల్లర్గి, ధర్మారం, కారేగావ్ గ్రామపంచాయతీల సర్పంచులు బోయిని రమేష్, సరోజ, దుర్గయ్య ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా పేద మహిళలు బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహించుకునేందుకు గానూ ప్రభుత్వం ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచులు ముల్తాని, సెక్రటరీలు జాకీర్ హుస్సేన్, విజయ సిబ్బంది పాల్గొన్నారు.



చీరల పంపిణీలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మెన్



జుక్కల్‌లో..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బిందర్‌లో గురువారం మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని కులాలకు అన్ని మతాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జీవన్, బీఆర్ఎస్ నాయకులు నునుగొండ శ్రీను, ఎడ్ల కిషన్, బుంగరి రాము, అల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కృష్ణాజివాడి గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కృష్ణాజివాడి గ్రామ సర్పంచ్ జంగం భూషణం ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని శెట్టిపల్లి, ఎక్కపల్లి, అయ్యపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ గంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సతీష్‌గౌడ్, ఉపసర్పంచ్ సాయిలు, పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్, ఎంపీటీసీ సామిని, వార్డ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

పెంచుడు.. నరుకుడు..



చెట్ల నరికివేత

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రభుత్వం లక్షలు వెచ్చించి చెట్లను పెంచుతుంటే.. మరోదిక్కు కొందరు చెట్లను తుంచుతున్నారు. తద్వారా ప్రజాధనం లక్షల్లో వృథా అవుతోంది. చెట్లు తుంచినవారు శిక్షలు లేకపోవడంతో ఎవరికి నచ్చిన విధంగా వారు చెట్లను తుంచుతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. గురువారం మండలంలోని పద్మాజీవాడి గ్రామ పంచాయతీ పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద చెట్లను నరికివేశారు. పద్మాజివాడి చౌరస్తా నుంచి బాన్సువాడకు వెళ్లే ప్రయాణికులు చూస్తు ఒక దిక్కు పెంచడం మరో దిక్కు తుంచడమా? అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాటిన మొక్కలు సంరక్షించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పేపర్ లీకులు, పరీక్షల రద్దులలో తెలంగాణ టాప్



రాస్తారోకో చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

పేపర్ లీకులు, పరీక్షల రద్దులలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఏబీవీపీ కామారెడ్డి స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్ గందం సంజయ్ తెలిపారు. గురువారం భిక్కనూర్ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడేసి ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించకుండా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువకుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడపాదడపా నోటిఫికేషన్లు వేస్తు వేసిన నోటిఫికేషన్ పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి యువకులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ధర్నా స్థలానికి చేరుకొని ఏబీవీపీ విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సమీర్ ఖాన్, చందు, శివకృష్ణ, యోగేష్, నిశాంత్, ఆదర్శ, రాజేందర్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కురుమ సంఘానికి అలాగే దళిత సంఘానికి నూతనంగా భవన నిర్మాణాల కోసం నిధులు మంజూరు కాగా గురువారం మద్నూర్ ఉమ్మడి మండల ఎంపీపీ అధ్యక్షురాలు వాగుమారే లక్ష్మీబాయి, సర్పంచ్ ధర్మవ్వ కలిసి భూమిపూజ చేశారు. ఒక్కొక్క కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.5లక్షల చొప్పున జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతుషిండే నిధులు మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్, శశాంక్ పాటిల్, ఇరు మండలాల్లోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే డోంగ్లి మండల పరిధిలో గల మారేపల్లి, మల్లాపూర్, ఏనాబోరా, డోంగ్లి, చిన్నటాక్లి, పెద్దటాక్లి గ్రామాలలో మొత్తం ఒక కోటి 74లక్షల నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు మద్నూర్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు వాగుమారే లక్ష్మీబాయి గురువారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో మారేపల్లి సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రవీణ్, మల్లాపూర్ సర్పంచ్ ధర్మవ్వ, ఎనబోరా సర్పంచ్ ఆ గ్రామ అధికార పార్టీ నాయకులు అప్సర్ పటేల్, అలాగే పార్టీ ముఖ్య నాయకులు, డోంగ్లి సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు శశాంక్ పాటిల్, డోంగ్లి సింగిల్ విండో చైర్మన్ రామ్‌పటేల్, ఎంపీటీసీ సభ్యులు దీన్‌దయాల్, బీఆర్ఎస్ మద్నూర్ మండల పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్, చిన్నటాక్లి సర్పంచ్ గీత లాలు, పెద్దటాక్లి సర్పంచ్ రాజాబాయి, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో ఆరేపల్లి గ్రామ నాయకుల చేరిక

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని ఆరేపల్లికి చెందిన ఆయాపార్టీల నాయకులు యువకులు గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి ఇన్చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కామారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని తెలిపారు.

అర్హులకే దళితబంధు అందించాలి

నవతెలంగాణ-దోమకొండ



దళితబంధు పథకం అర్హులకే అందించాలని దోమకొండ మాల, మాదిగ సంఘం సభ్యులు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మాల సంఘం, మాదిగ సంఘం సభ్యులు, మహిళలు బైటాయించి గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమకొండ గ్రామానికి దళితబంధు పథకం అర్హుల ఎంపికలో అధికారులు కమీషన్లకు పాల్పడుతున్నారని, నాయకుల అనుచరులకు అందించేలా దళితబంధు దరఖాస్తులు ఎలా తీసుకున్నారని, ఎంపీపీ శారదా నాగరాజు, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ ప్రజాప్రతినిధులను నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో కొంత సేపు దళిత సంఘం వారు నిరసన చేశారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హులైన వారికే దళితబంధు పథకం అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటన స్థలానికి ఎస్ఐ మురళి చేరుకొని వారిని సముదాయించారు. కార్యక్రమంలో దోమకొండ మాల సంఘం, మాదిగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీలకు క్రీడాకిట్లు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్/దోమకొండ

భిక్కనూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కెసిఆర్ క్రీడా కిట్లను ఎంపీపీ గాల్‌రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్ 18 గ్రామ పంచాయతీల సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇందులో భాగంగా గ్రామాలలోని యువకులు ఆటలు ఆడుకోవడానికి కెసిఆర్ క్రీడా కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీడీవో అనంతరావు, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శారదా, జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు, కెసిఆర్ క్రీడా కిట్టులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా, జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ రాష్ట్రంలో బతుకమ్మ పండగకు ఆడపడుచులకు చీరలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంద్ర మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్

- జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే

నవతెలంగాణ-బిచ్కుంద

భారత దేశంలోని తెలంగాణ రాష్ట్రంలో 3శాతం జనాభాకు రాష్ట్ర అభివృద్ధికి 38 శాతం అవార్డులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి సత్కరించిందని దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలిచిందని జుక్కల్ శాసనసభ్యులు, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే అన్నారు. గురువారం బిచ్కుంద మండలంలోని గోపన్‌పల్లి గ్రామంలో రూ.20లక్షల నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, 11 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించి ఐదు లక్షలతో నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం బిచ్కుంద మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు 88 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి యువకులకు క్రికెట్, వాలీబాల్, టీషర్ట్స్ తదితర 26 కిట్ల క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందే విధంగా రూపకల్పన చేసి ఉచితంగా విద్య, వైద్యం అందజేస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రికి 100 పడకలుగా అప్‌గ్రేడ్ చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు 28 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని ఆసుపత్రి 100 పడకలు రూపొందిద్దుకోవడంతో ఇక్కడ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎండిఓ ఆనంద్, ఏఎంసీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మాజీ ఏఎంసి చైర్మన్ శ్రీహరిరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, వైస్ ఎంపీపీ రాజుపటేల్, సర్పంచులు గంగారెడ్డి, అరుణ్‌కుమార్ తోట అనూహ్యలక్ష్మీనారాయణ, నాయకులు యాదవరావు, రామచందర్, సంజు పటేల్, బొమ్మల లక్ష్మణ్, హాజీ బాలాజ్ నాయకులు అధికారులు ప్రజలు ఉన్నారు.

'ఈ దసరాకు వస్తా'నని చెప్పి..

- పండుగ చూడకుండానే మృతి
- సిక్కిం వరదల్లో గల్లంతైన సైనికుడు
- మృతదేహం లభ్యం
- కుమ్మన్‌పల్లిలో విషాదఛాయలు

నవతెలంగాణ-బోధన్

ఈ దసరాకు వస్తానని కుటుంబ సభ్యులతో చెప్పాడు ఆ సైనికుడు. దీంతో ఆ కుటుంబం ఆనందంలో ఉంది. అంతలోనే వారు జీర్ణించుకోలేని వార్తా తెలియడంతో కన్నీరుమున్నీరవుతున్నారు ఆ కుటుంబ సభ్యులు. వివరాలిలా ఉన్నాయి..

సిక్కిం వరదల్లో గల్లంతైన సైనిక బృందంలో ఉన్న సాలూర మండలం కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన సైనికుడు నీరడి గంగాప్రసాద్ గల్లంతై మృతిచెందాడు. దాంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గత ఆరు సంవత్సరాలుగా సైన్యంలో పనిచేస్తున్న గంగాప్రసాద్ లాన్స్‌నాయక్ హెూదాలో విధులు నిర్వహించారు. భారత్-చైనా సరిహద్దులో విధి నిర్వహణ పూర్తి చేసుకుని పశ్చిమ బెంగాల్లోని సైనిక శిబిరానికి తిరుగు ప్రయాణంలో వరదల్లో సైనిక అధికారులు, సైనికులు గల్లంతయ్యారు. వీరు బసచేసిన పక్కనే నది ఉండడం, భారీవర్షాలకు ఆకస్మికంగా వరదలు రావడంతో 23 మంది సైనికులు, సైనిక అధికారులు వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ, గల్లంతైన వారి ఆచూకీ లభించలేదు. బుధవారం గంగాప్రసాద్ మృతదేహం లభించింది.



గంగాప్రసాద్ (ఫైల్)


స్పందించిన ఎమ్మెల్యే షకీల్..

సిక్కిం వరదల్లో సైనిక బృందం గల్లంతవడం, అందులో కుమ్మన్‌పల్లి వాసి గంగాప్రసాద్ ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ తక్షణమే స్పందించి సైనికుడి కుటుంబానికి ఆందోళన చెందకుండా ధైర్యం కల్పించారు. వెంటనే కుటుంబీకులు సిక్కిం వెళ్లడానికి విమాన టికెట్లు బుక్ చేసి ఇచ్చారు. దాంతో సైనికుడు కుటుంబీకులు హుటాహుటినా తరలివెళ్లారు. వరదల్లో మృతి చెందిన జవాన్ మృతదేహం శుక్రవారం హైదరా బాద్‌కు రావడం, అక్కడ నుంచి స్వగ్రామానికి తీసుకు వస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ దసరా పండుగకు వస్తానని చెప్పిన గంగాప్రసాద్ ఇలా వరదల్లో అకాల మరణం చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు. మృతుని తండ్రి కాశీరాం బోధన్ మున్సిపాలిటీలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. గంగాప్రసాద్‌కు తల్లి, తమ్ముడు సాయిసుధాకర్, భార్య శిరీష, 3, 7 సంవత్సరాల వయస్సున్న కుమారులున్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మద్ది చంద్రకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇస్తారా మిగతా పార్టీ వాళ్లకు ఇవ్వరా అని ప్రశ్నించారు. పథకాలు అందజేయడంలో అర్హులైన వారిని గుర్తించకుండా బీఆర్ఎస్ నాయకులు ఎవరి పేరు చెప్తే వాళ్లకు ఇవ్వడం ఎంతవరకు సమంజమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి సదుపాయాలు, సీసీ రోడ్లు సక్రమంగా లేవని ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ గాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను గుర్తించి అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, వైస్ ఎంపీపీ యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, ఏఎంసి చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంపీడీవో అనంతరావు, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, ఆయా శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీనివాస్ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గురువారం కార్యకర్త కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, నాయకులు యాదగౌడ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలో ఎమ్మెల్యే గంప గోవర్దన్ గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం రెండవ అంతస్తుల ప్రారంభం, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొండా హనుమాన్లు, ఎంపీపీ లింగాల స్వరూప, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్వంతరావ్, పిఎసిఎస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్, సీనియర్ నాయకులు జూకంటి మోహన్ రెడ్డి, సర్పంచ్ ఆముదల సౌమ్య, ఉపసర్పంచ్ శివ, నాయకులు రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని వికలాంగ విద్యార్థులకు మంగళవారం ప్రతినిధులు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ మండలంలోని 27 మంది దివ్యాంగ విద్యార్థులు ఉపకరణాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులకు చేయూతనివ్వడం కోసం ప్రత్యేకంగా ఉపకరణాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తాడ్వాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ, శ్రీదేవి, ఐఈఆర్‌పిలు స్వప్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన సీఐ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఫోటో వీడియో మండల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సదాశివనగర్ సిఐ రమణ చేతుల మీదుగా 6.7.8 హైదరాబాద్‌లో ఎల్‌బీ నగర్‌లో జరిగే ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ దీకొండ శ్రీధర్, కోశాధికారి ఏకంపల్లి శ్రీనివాస్, ఉమాశేఖర్, సభ్యులు బద్దంరాజు, సాయిబాబా, రమేష్, వంశీ, రవి, శేఖర్, ప్రశాంత్, రంజిత్, లింగంపల్లి రవి, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె విరమణ

నవతెలంగాణ-భీంగల్



అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 11న చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం విరమించారు 24 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు సెక్టార్ నాయకులు దేవగంగు, ప్రమీల, గంగా లక్ష్మి తెలిపారు. అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కారానికి మాట ఇచ్చిన సీఎం కెసిఆర్ చిత్రపటానికి పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు ప్రాజెక్టు కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. అంగన్వాడి కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, ఆయాలకు ఒక లక్ష బెనిఫిట్స్ కల్పిస్తున్నట్లు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. వీటితోపాటు మరిన్ని హామీలను ఇచ్చినట్లు చెప్పారు.

పౌష్టిక ఆహారాన్ని అందించండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని అందరికీ సరిగ్గా అందించాలని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు జెడ్పీ సీఈవో గోవింద్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జెడ్పీ స్థాయి సంఘ సమావేశం జెడ్పీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించుటకు కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. సిడిపివోలు విధిగా వారి పరిధిలో ఉన్న కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కోటగిరి జెడ్పిటిసి సభ్యులు షాంబాల్ శంకర్, డిఇఓ దుర్గాప్రసాద్, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ రాంమోహన్, నందిపేట్ జెడ్పిటీసీ సభ్యులు ఎర్రం యమున, జిల్లా మహిళా, శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారిణి రసూల్ బీ, సిడిపిఓలు, ఆరోగ్య, డ్రగ్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందనలు



అనన్య యాదవ్‌ను సన్మానిస్తున్న లయన్స్ సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

'జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్' నిజామాబాద్ ఆధ్వర్యంలో గతనెలలో జిల్లా కేంద్రంలోని నాగారం స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్-2023, 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలుకు చెందిన ముక్కపల్లి అనన్య యాదవ్ ద్వితీయ స్థానంలో నిలిచి (సిల్వర్ మెడల్)ను సాధించింది. దీంతో ముప్కాల్ లయన్స్ క్లబ్ సభ్యులు గురువారం క్రీడాకారిణిని పాఠశాల ఆవరణలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సెక్రటరీ కట్ట మహేష్, ట్రెజరర్ జక్కుల రాము, సభ్యులు సిద్ధ రమేష్, చిల్క దినేష్, శంకర్ పటేల్, లింగపురం శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, డైరెక్టర్ నర్సయ్య, రాజేందర్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు..

విశ్వకర్మ యోజన పథకంపై ఫిర్యాదు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్ సిఎస్సి సెంటర్లో సైట్ ఓపెన్ కావడం లేదని కలెక్టర్ ఆఫీస్ లో ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. దానిని సరిచేయాలని నిజామాబాద్ జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ శాతల లింబాద్రి, నిజామాబాద్ అర్బన్ విశ్వకర్మ సెల్ కన్వీనర్ గన్నారం హరిప్రసాద్ వినతి పత్రం అందజేశారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

- యువకులకు క్రికెట్‌కిట్టు అందజేత



ఏర్గట్లలో..

నవతెలంగాణ-విలేకరులు

ఏర్గట్ల: మండలకేంద్రంలోని రైతువేదికలో మహిళలకు బతుకమ్మ చీరలను, కుట్టు మిషన్ లను,యువకులకు స్పోర్ట్స్ కిట్ లను ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీటీసీ జక్కని మధుసూదన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలకు మేనమామ గా కేసీఆర్ బతుకమ్మ చీరలను పంపారని, అలాగే అర్హులైన మహిళలకు కుట్టు మిషన్ లు సైతం అందజేశామని, యువకులకు క్రీడా సామగ్రిని సైతం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పంపారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాష్,రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సున్నపు అంజయ్య, ఎమ్మార్వో మహమ్మద్ యూసుఫ్, ఎంపిడిఓ రాజేశం, ఎంపిఓ శివ చరణ్,ఏఓ అబ్దుల్ మాలిక్, ఏపీఎం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో లబ్దిదారులకు బతుకమ్మ చీరలను మండల ప్రజాప్రతినిధులు,అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులను గౌరవించుకునేలా సీఎం కేసీఆర్ ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, తహశీల్దార్ వనజ రాణి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ దశరథ్, ఆర్ఐ గంగారాం పాల్గొన్నారు.

బాల్కొండ:మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జడ్పీటీసీ దాసరి లావణ్య-వెంకటేష్,సర్పంచ్ భూస సునీత,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీఓ సంతోష్ కుమార్,స్థానిక నాయకులతో కలిసి గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం, ఎంపీటీసీ రామరాజు గౌడ్, బాల్కొండ ఉపసర్పంచ్ షేక్ వహాబ్, కిసాన్ నగర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మజారుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్ అధ్వర్యంలో గురువారం గ్రామానికి చెందిన మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చిరలను పంపిణీ చేశారు.

మాక్లూర్:ఎంపీడీఓ కార్యాలయం వద్ద మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రికెట్ కిట్లు, టీషర్టులను ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ క్రికెట్ మైదానంలో ప్రతి రోజూ క్రికెట్, వాలీబాల్ ఆడుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మస్తా ప్రభాకర్, వైస్ ఎంపిపి శుక్కి సుజాత, తహశీల్దార్ మహ్మద్ శబ్బీర్, ఎంపీడీఓ క్రాంతి, మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో..



బాల్కొండలో..

గెలిచిన ఓడిన.. ప్రజలతోనే ఉండాలి

- కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్..
- సుద్దులం గ్రామంలో రూ.6.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎన్నికలు వచ్చినప్పుడే కాదు.. రాజకీయాల్లో గెలిచిన ఓడిన ప్రజలతోనే మమేకమై వారి కష్టసుఖాల్లో వెన్నంటే ఉండాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. సుద్దులం గ్రామంలో రూ.6 కోట్ల 65 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశామని అన్నారు. ఎప్పుడు వచ్చామన్నది ముఖ్యం కాదని, అభివృద్ధి జరిగిందా లేదా అనేదే ముఖ్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని అన్నారు. సుదులం గ్రామంలో 32 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేపట్టామని, క్రీడా రంగానికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసిందని,బతుకమ్మ చీరలను పంపిణీ చేశామని తెలిపారు. గురువారం డిచ్ పల్లి మండలం లోని సుద్దులం గ్రామంలో రూ.6 కోట్ల 65 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ సుద్దులం గ్రామంలో జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని, అదేవిధంగా కోటి 60 లక్షల రూపాయలతో బైపాస్ రోడ్డు శంకుస్థాపన చేసుకుని, గ్రామంలో కోట్ల రూపాయలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, చేపట్టడం జరిగిందన్నారు మోడీకి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఇష్టం లేదని, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని అన్నారు. ఎన్నికలు వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష నాయకులు అబద్ధ ప్రచారాలు చేసుకుంటూ (వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభివృద్ధి చేసే వారెవరో మాటలు చెప్పే వారెవరో ప్రజలు గమనించాలని,రాబోయే రోజుల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి ఇంద్ర లక్ష్మీ నర్సయ్య.. మండల అధ్యక్షులు. చింతం శ్రీనివాస్ రెడ్డి గారు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి గారు, సర్పంచుల పోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి గారు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు దండుగుల సాయిలు గారు, యూత్ అధ్యక్షులు ఆమీర్ గారు, స్థానిక సర్పంచ్ వెంకటేష్ గారు, సీనియర్ నాయకులు చక్కరి కొండ కృష్ణ గారు, ఓడెం నరసయ్య గారు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీ ఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీ నర్సయ్య, సర్పంచ్లు మోహన్ రెడ్డి,వెంకటేష్, జగదీష్, పాపాయి తిరుపతి, ఎంపిటిసి గోదావరి, సాయిలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శక్కరి కోండ కృష్ణ, కో- అప్షన్ సబ్యులు షేక్ నయీమ్, నీరడి పద్మారావు, జీనియస్ నరాయణ రావు, మోహమ్మద్ యూసుఫ్,అంబర్ సింగ్, సాకలి సాయిలు, పిఆర్ ఈఈ శంకర్ నాయక్, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ జీనియస్ నారాయణ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కృష్ణ, క్యాషియర్ రవి, ఓడ్డేం నర్సయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధుల, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

పథకాలు అమలు అయ్యేలా తీర్మానం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ - మాక్లూర్

రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలు, పథకాలు అమలు అయ్యేలా మండల కమిటీలో తీర్మానం చేయాలని సభ్యులు కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు చేసిన పనుల వివరాలు తెలిపారు. పలు గ్రామాల్లోగల సమస్యలను అధికారులకు సభ్యులు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు, బిసి బంధు, నిరుద్యోగ భృతి ఎన్నికల కోడ్ వచ్చేలోపు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేయాలని మదన్‌పల్లి ఎంపిటిసి ఓడెన్న కోరారు. మాక్లూర్ విద్యుత్ శాఖ కార్యాలయంలో నాలుగు జే ఎల్ ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని ఎంపిపి మస్తా ప్రభాకర్ అధికారులకు సూచించారు. పశు వైద్యదికారి కిరణ్ దేశ్ పాండే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకల పెంపకం నాబార్డ్ ద్వారా నిధులు ఇస్తుందని తెలిపారు. దీనికి దరకాస్తు చేసుకోవచ్చని, నాలుగు ఎకరాల భూమి ఉండి, బ్యాంక్ కల్సంట్ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుక్కి సుజాత, ఎంపీడీఓ క్రాంతి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

నవతెలంగాణ-బాల్కొండ

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నారు. మండలంలోని గ్రామాలు నుంచి సర్టిఫికేట్ వెరిఫికేషన్ టెస్టులు విజయవంతంగా ముగిశాయని గురువారం బాల్కొండ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యాసాగర్ తెలిపారు. బాల్కొండ నియోజకవర్గ యువతీ యువకుల కోసం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన స్వంత ఖర్చుతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అదించే కార్యక్రమంలో మండలంలోని యువతి,యువకులకు లర్నింగ్ లైసెన్స్ వెరిఫికేషన్ టెస్టులో ఉత్సాహంగా పాల్గొన్నారనీ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రంగరి రమాకాంత్, నాయకులు గడ్డుందా అనీల్,కర్రె గంగయ్య, ఏనుగందుల శ్రీనివాస్,ఆప్కా నాగేంద్ర,బండి మోహన్,షేక్ ఇర్ఫాన్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బాధ్యత పట్ల అవగాహన కల్పించాలి

- ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులకు బాధ్యత పట్ల చక్కటి అవగాహన కల్పించాలని బాధ్యతలను నిర్వర్తించే విధానాలను తెలియపరచాలని, తద్వారా సమాజంలో ఉత్తములుగా ఉండవచ్చని ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్స్ వద్ద గల పాఠశాల ప్రాంగణంలో గురువారం వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓట్లు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, నాయకుల భవితవ్యాన్ని తేల్చి చెప్పేది ఎన్నిక అని చెప్పారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించటం జరుగుతుందని, ఈ సంవత్సరం సైతం రెట్టింపైన ఉత్సాహంతో పాఠశాలలలోని వివిధ విభాగాల క్యాప్టెన్సు, వైస్ కెప్టెన్లకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలోని తేజస్, సరీస్, ధ్రువ, లక్ష విభాగాల బాలబాలికలకు వేరువేరుగా ఎన్నికల పోటీ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఆదర్శంగా విధులను నిర్వర్తిస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం తోటి విద్యార్థులు ఎన్నికైన వారికి శుభాభినందనల తెలిపారు.. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

నవతెలంగాణ-ఏర్గట్ల



మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన పరేపెల్లి కావేరి (43) ఈ నెల 1 నుండి కనబడుట లేదని భర్త పరేపల్లి విజయ్ ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కావేరి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 7989614122 నంబర్‌కు గాని 9912766515 ఫోన్ నంబర్ కు గాని ఫోన్ చేసి తెలపాలని ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

అమ్మాయిలపైన దాడులను నివారించడంలో ప్రభుత్వాలు విఫలం

- అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. పి.సరిత

గురువారం-డిచ్‌పల్లి

అమ్మాయిలపైన దాడులను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. పి.సరిత అన్నారు. మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అమ్మాయిలపై దాడులు, పోరాటాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్.పిట్ల సరిత పాల్గొని మాట్లాడుతూ.. స్త్రీలను సరుకుగా చూపిస్తూ వ్యాపారం చేసుకునే సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతుందని, సమాజం చూస్తున్న తప్పుడు ధోరణిలో అమ్మాయిలు పోవద్దని అన్నారు. పితృ సౌమ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రశ్నించే తత్వం నుంచి అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లో యువత డ్రగ్స్ మద్యం మత్తులో తప్పులు చేస్తున్నారని మద్యం అమ్మకాలు పెంచుతూ ప్రభుత్వాలు యువతను పక్కదారి పట్టిస్తున్నారని, డ్రగ్స్ మద్యం అరికట్టకుండా అఘాయిత్యాలను అరికట్టలేమన్నారు. మహిళల పై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వాలు అరికట్టడంలో విఫలమయ్యాయని వివరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యూనివర్సిటీ అధ్యక్షుడు వి.సంతోష్ , జిల్లా ఉపాధ్యక్షులు దేవిక, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు శివ సాయి, యూనివర్సిటీ నాయకులు రవీందర్, అక్షయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం బాల్కొండ ఎంపీపీ యామగంటి లావణ్య అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

కొలాంగూడలో వైద్యశిబిరం

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని భీంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడలో గురువారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి, గర్భిణులకు ఐరన్, క్యాల్షియం మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆరుగురికి మెరుగైన వైద్యం కోసం 108లో పీహెచ్‌సీ రెఫర్ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ తెలిపారు. వైద్య శిబిరంలో సర్పంచ్ రాథోడ్ విష్ణు, ఉపసర్పంచ్ రుక్మిణి, వైద్య సిబ్బంది శ్యామక, జవహర్ లాల్, గ్రామ పటేల్ ఉన్నారు.

జోనల్ స్థాయికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల లక్ష్మణచాంద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన వినయ్, సాయి చరణ్ అనే విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. జోనల్ స్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

కులవృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త
- యాదవ సంఘం, కురుమ సంఘం కమ్యూనిటీ హాళ్లకు భూమిపూజ

నవతెలంగాణ-కంఠేశ్వర్

కుల వృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల నగర యాదవ సంఘం, కురుమ సంఘం భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఇంద్రాపూర్‌లో నిజామాబాద్ నగర యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. వినాయక్ నగర్ లో కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్, సత్య ప్రకాష్,మల్లేష్ ప్రసాద్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త



ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యాదవ్,సాధు సాయి వర్ధన్, ఆర్ ఎల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమ్యూనిటీ హాలు ప్రారంభం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నగరం లోని ముదిరాజ్ కమ్యూనిటీ హాలు లు గౌతమ్ నగర్, కంఠేశ్వర్, హామలవాడి, అంబర్‌పేట్ ప్రాంతాల్లో ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెతుకు శివకుమార్ ముదిరాజ్ ,పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రవిరాజ్, ముదిరాజ్ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, సంగమేశ్వర్ ముదిరాజ్, ప్రకాష్, శంకర్, మల్లేష్, ప్రసాద్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ హెల్త్ కార్డుతో కార్పొరేట్ వైద్యంలో 30శాతం డిస్కౌంట్

- మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



హెల్త్‌కార్డును చూపుతున్న సంజయ్

డీఎస్ హెల్త్ కార్డుతో కార్పొరేట్ వైద్యంలో 30శాతం డిస్కౌంట్ అందించడం జరుగుతుందని నిజామాబాద్ మాజీ నగర మేయర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్మపురి సంజయ్ అన్నారు. గురువారం డీఎస్ ఇంటి వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు చాలా ఖరీదైనవిగా మారాయని తెలిపారు. కార్పొరేట్ వైద్యం పేదలకు అందడం గగనంగా మారిందని, ఖరీదైన వైద్యం చేయించలేక చాలా మంది విలువైన జీవితాన్ని పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ నగరంలో 5 కార్పొరేట్ ఆసుపత్రుల్లో సేవలు చేసుకునే పేదలకు 30శాతం ఫీజు డిస్కౌంట్‌తో వైద్య సేవలందిస్తామని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం ఆయన తన నివాసంలో డీఎస్ హెల్త్ కార్డులను అర్హులైన పేదలకు అందజేశారు. నిజామాబాద్ నగరంలోని మెడికవర్, హెూప్, ప్రూడెన్స్, శ్రీ కృష్ణన్యూరో, ఇండోస్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్యసేవలు చేసుకునే వారికి 30 శాతం ఫీజును తానే భరిస్తానని తెలిపారు. నిజామాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రజలందరికీ ఐదు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ వైద్య సేవలు 30 శాతం ఫీజును తానే చెల్లించే విధంగా ఆయా ఆసుపత్రుల్లో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివరించారు. పార్టీలకతీతంగా ఎవరైనా తన ఇంటి వద్ద ఆధార్ కార్డును తీసుకువచ్చి డీఎస్ హెల్త్ కార్డును పొందవచ్చని తెలిపారు. ల్యాబ్, స్కానింగ్, ఓపి ఫీజులు మినహా ఐపీ(ఇన్ పేషెంట్) ఫీజుల్లో 30 శాతాన్ని భరిస్తామని తెలిపారు. డీఎస్ హెల్త్ కార్డు వైద్య సేవలకు, రాజకీయాలకు సంబంధం లేదని, తన ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. డీఎస్ హెల్త్ కార్డు సేవలను శుక్రవారం నుంచే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ (బి) హాస్టల్లోని సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్సీ (బి) స్కూల్ హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో గల న్యాల్కాల్ రోడ్ వద్ద గల ఎస్సీ బి స్కూల్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సుపరిండెంట్ జావేద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్కల్ ఎస్సీ బీ హాస్టల్ లో విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అక్కడ పర్యవేక్షణ లోపాలు ఉన్నాయని, సీసీ కెమెరాలు లేకపోవడం, హాస్టల్ కు వాచ్‌మెన్ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ రాత్రి సమయంలో హాస్టల్ బయటకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. దీన్ని అదుపు చేయడంలో హాస్టల్ వార్డెన్ కూడా విఫలమవుతున్నాడని గతంలో ఫిర్యాదు చేసిన ఫలితం మాత్రం శూన్యమని అన్నారు. పాములు లాంటివి రావడం వల్ల విద్యార్థులు భయాందోనకు గురవుతున్నారని తెలిపారు. చిన్న పిల్లలు ఉంటున్న హాస్టల్ లో ఈ మధ్య కాలంలో భోజనం సరిగ్గా వండటం లేదని, విద్యార్థులు చెప్తున్న పట్టించు నాథుడు లేడని అన్నారు. అధికారులు స్పందించి సీసీ కెమెరాలు, వీధిలైట్లు ఏర్పాటు చెయ్యాలని, హాస్టల్ వాచ్ మెన్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకపోతే విద్యార్థులతో ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సందీప్ మరియు నగర నాయకులు శివ ,కార్తీక్ , దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

- జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, ఎమ్మెల్సీ విఠల్



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్, జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్

నవతెలంగాణ-ఉట్నూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తోందని ఎమ్మెల్సీ దండె విఠల్, జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, అన్నారు. గురువారం ఉట్నూర్ రైతు వేదికలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ సీఎం అయిన తరువాత రాష్ట్రంలో సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దసరా పండుగ కానుకగా ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలను అందజేయడం జరుగుతందన్నారు. ఆడపడుచులకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ చీరలు కానుకగా అందజేస్తున్నారని, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంతో మండలంలో పండుగ వాతావరణం తలపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికీ చీరలు అందే విధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. అంతకుముందు జెడ్పీ చైర్మెన్, దండే విఠల్‌ను అధికారులు, నాయకులు సన్మానించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఆసిఫాబాద్ ఇన్‌చార్జీ డీఆర్వో జాడి రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించారు. రాజేశ్వర్ చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, డీఆర్డీఓ కిషన్, ఎంపీడీఓ తిరుమల, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, కోఆప్షన్ మెంబర్ రషీద్, పీఏసీఎస్ చైర్మెన్ ఎస్పీ రెడ్డి, పార్టీ నాయకులు జాదవ్ శ్రీరాంనాయక్, కందుకూరి రమేష్, మర్సుకొల తిరుపతి, రమేష్, ప్రభాకర్, దరణి రాజేష్ ఉన్నారు.

జైనథ్ : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా బతుకమ్మల చీరలు, మండలంలోని 62 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి తెలంగాణలో ఉందని, ఈ అభివృద్ధిని చూసి కొన్ని పార్టీలు ఓర్వలేక పోతున్నాయని అన్నారు. గతంలో 56 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం చాలీచాలని వృద్ధాప్య పెన్షన్ అమలు చేసేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలోపే వృద్ధులకు సరిపోయే విధంగా పెన్షన్ పెంపుదల చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందని అన్నారు. నిరుపేద కుటుంబాలకి అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, సర్పంచ్ దేవన్న ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



జైనథ్ : బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్ : ఆదిలాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గురువారం అర్లి గ్రామంలోబతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ వినోద్ అన్నారు. రేషన్ షాపులో గ్రామపంచాయతీలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం కేసీఆర్ కానుక అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేయడంలో కేసీఆర్ ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, రేషన్ డీలర్లు, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఆదిలాబాద్‌టౌన్ : మహిళ సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ, తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని కేఆర్కే కాలనీలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీకి వచ్చిన అతిథులకు స్థానికులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందుకు అనుగుణంగానే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మి, న్యూట్రిషన్ కిట్లు, అమ్మ ఒడి వంటి అనేక పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని అన్నారు. కొందరు నాయకులు మాత్రం కుక్కర్లు పంపిణీ చేసి మహిళల ఓట్లు రాబట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, రాజకీయ లబ్ది కోసం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ అంజుబాయి పాల్గొన్నారు.

బాసర : తెలంగాణ ఆడపడుచుల ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను, రవీంద్రాపూర్, శారదనగర్, గణేష్‌నగర్ కాలనీలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను, ఆయా గ్రామాల యువకులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో పండుగలకు చీరలను పంపిణీ చేయరని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు సీఎం కేసీఆర్ దసరా కానుకగా బతుకమ్మ చీరలను అందిస్తున్నారని అన్నారు. మహిళలు వీటిని ధరించి బతుకమ్మ ఆడి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు. ప్రభుత్వ స్థలంలో వంద గజాలలోపు ఇంటిని నిర్మించుకున్న వారికి ప్రభుత్వం ఇంటి పట్టాను మంజూరు చేస్తుందని లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువకులు క్రీడల పట్ల అవగాహన పెంపొందించేందుకుగాను ఆయా గ్రామాలకు ప్రభుత్వం క్రీడా పరికరాలను అందిస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని తెలిపారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్, సర్పంచ్ లక్ష్మణరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్‌రావు, కిర్గుల్ (కె) సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీ ప్రభాకర్, అమృత్ పటేల్, తాహసీల్దార్ పవనచంద్ర, ఎంపీడీఓ నాగనాథ్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్ :బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్‌చైర్మెన్ జోగు ప్రేమేందర్

తాంసి : భీంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, జడ్పీటీసీ సుధాకర్‌తో కలిసి మహిళలకు బతుకమ్మ చీరాలను పంపిణీ చేశారు. అనంతరం యువకులకు క్రీడా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో ఉన్న యువకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు. యువకులు పోలీస్, ఆర్మీ రిక్రూట్మెంట్‌లో ఆసక్తి కలిగిన యువతీయువకులు క్రీడా ప్రాగణాల్లో రన్నింగ్ చేయడానికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రత్నా ప్రభ సంతోష్. ఎంపీడీఓ శ్రీనివాస్, పార్టీ కన్వీనర్ నాగయ్య, సర్పంచులు లింబాజి, గంగయ్య, నరేందర్ యాదవ్, నాయకులు అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరాల పంపిణీలో పాల్గొని మహిళలకు బతుకమ్మ చీరాలు, యువకులకు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్రం ఈశ్వరీబాయి, డీఆర్డీఓ కిషన్, ఎంపీపీ పోటే శోబాబాయి, పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, వైస్ ఎంపీపీ గోపాల్ సింగ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, ఎంపీడీఓ పుష్పలత, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సూఫియాన్, సర్పంచ్లు కోరెంగా గాంధారి, విజయ, రాథోడ్ సేవంత రోహిదాస్, రాంచందర్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, ఎంపీటీసీలు ఆశాబాయి, కోవ రాజేశ్వర్ పాల్గొన్నారు.



తాంసి, భీంపూర్ : బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు

20 శాతం ఐఆర్ ప్రకటించాలి

- కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరసన ప్రదర్శన



నినాదాలు చేస్తున్న పెన్షనర్‌లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించటాన్ని నిరసిస్తూ గురువారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 20శాతం తగ్గకుండా ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఇప్పుడున్న జీవన వ్యయ ప్రమాణాలు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా గౌరవప్రదంగా జీవించటానికి వీలుగా మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సందర్భాల్లో ఉద్యోగులు, పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితాన్ని గడపటం కోసం మంచి వేతనాలు ఇస్తానని ప్రకటించారని తెలిపారు. ఇటీవల ప్రకటించిన ఐఆర్ దాని కనుగుణంగా లేదని అన్నారు. ఐదు శాతం ఐఆర్‌ను సవరించి 15శాతం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయరావు, జిల్లా నాయకులు లావు వీరయ్య, సిరప్ప హనుమాన్లు, ప్రసాద్ రావు, అందే సాయిలు, లక్ష్మీనారాయణ రాధాకృష్ణ, అశోక్, శ్రీధర్, శంకర్, బాబా గౌడ్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగగా గురువారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. గత 15 సంవత్సరాలుగా 104 వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో గర్భిణులకు రక్త పరీక్షలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకి బీపీ, షుగర్, పరీక్షలు అలాగే ఒక నెలకు సరిపడా మందులను ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ ఇలాంటి 104 వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఆ వాహనాలలో పనిచేస్తున్న ఉద్యోగులను తాత్కాలికంగా సర్దుబాటు చేసి నేటికీ 22 నెలలు గడుస్తున్నా 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించా లేదన్నారు. 104 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా వెట్టి చాకిరితో పని చేయిస్తున్నారని అన్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వహణ అధ్యక్షులు మామిడి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్, 104 ఉద్యోగులు సురేందర్, ప్రశాంత్, విర కేశవులు, ఇబ్రహీం, పురుషోత్తం, శ్రీదేవి, జ్యోతి ఉన్నారు.

పోలీస్ ఉద్యోగానికి ఎంపికైన యువతీ, యువకులు

నవతెలంగాణ-తాంసి

ఇటీవల వెలువడిన పోలీస్ ఉద్యోగుల ఎంపిక పలితాల్లో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అందులో సాయి చరణ్‌రెడ్డి, బట్టు రాహుల్ ఉన్నారు. అలాగే కప్పర్ల గ్రామానికి చెందిన ఇద్దరు బండల్‌నాగపూర్ గ్రామానికి చెందిన ఒకరు ఎంపికయ్యారు. భీంపూర్ మండలంలోనీ కరంజీ(టి) గ్రామానికి చెందిన ఇద్దరు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన రవి ఏఆర్ కానిస్టేబుల్‌కి ఎంపిక కాగా అంకిత సివిల్ కానిస్టేబుల్‌కి ఎంపికైంది. ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులను కుటుంబీకులు, బంధువులు గ్రామస్తులు అభినందించారు.

దేవి శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్

ఈనెల 15 నుంచి 23 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో జరిగే శ్రీ శారదీయ శరన్నవరాత్రి (దసరా) మహోత్సవాల పోస్టర్‌లను గురువారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. మహోత్సవాలకు హాజరుకావాలని నిర్వాహకులు మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులను సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దసరా మహోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం బీఆర్ఎస్ యువ నాయకుడు గౌతంరెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్‌లోని సాగర్ కాలనీ రోడ్ నెంబర్-1 వద్ద రూ.10లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే నిర్మల్ నియోజకవర్గంలో ఎన్నో కమిటీ హాల్‌లు ప్రారంభించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ ధర్మాజీ రాజేందర్, కౌన్సిలర్లు ముజాయిద్ చౌస్, అన్వర్ పాషా, సలీమ్, పుప్పాల రమేష్, లక్ష్మణచారి, జి.రమేష్ పాల్గొన్నారు.

పల్సి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కుభీర్

పల్సి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని గురువారం ముధోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పల్సి గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కొట్టే హన్మాండ్లు, రాజేష్‌లు మాట్లాడుతూ గతంలోనే మండల సర్వసభ్య సమావేశంలో పల్సి గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా కుభీర్ మండలానికి రావాలంటే ఎక్కడ ఉన్నా కొన్ని గ్రామాలకు దూరభారంతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇక్కడి గ్రామాల ప్రజలు సౌలభ్యం కొరకు పల్సిని మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రాజన్న, సిరిపెల్లి సర్పంచ్ రాజేందర్, పల్సితండా సర్పంచ్ ఆయా గ్రామాల ప్రజలు నాయకులు ఉన్నారు.